## బిక్షటన చేస్తున్న వీధి బాలలను గుర్తించి ఆశ్రమం కల్పించాలి

(మొదటి పేజీ తరువాయి)

జరుగుతుందన్నారు. బాల కార్మికులతో పాటు బిక్షాటన, చెత్త సేకరించుకునే బాలలు, వీధి బాలలు కూడా ఆపరేషన్ ముస్కాన్ లో గుర్తించడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో ఆపరేషన్ ముస్కాన్ టీములు చురుకుగా పని చేస్తున్నాయని ఇప్పటి వరకు 18 మంది బాల కార్మికులను రక్షించడం జరిగిందని తెలిపారు. పోషణ్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన జిల్లా న్యూట్రీషియన్ కమిటీ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ, మానవ వనరులుఆరోగ్యంగా ఉంటే దేశాభివృద్ధి జరుగుతుందని, గర్భిణీలు బాలింతలకు మంచి పౌష్టికాహారం అందిస్తే పుట్టబోయే బిడ్డలు ఆరోగ్యంగా ఉంటారని కలెక్టర్ అన్నారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ నర్సింగ రావు, జిల్లా శిశు సంక్షేమ అధికారిని సునంద, వ్యవసాయ శాఖ అధికారి సక్రియ నాయక్, హార్టికల్చర్ అధికారి అక్బర్, సిపిఓ లక్ష్మణ్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ రమేష్ బాబు, అదనపు పిడి నర్సింలు, డిఎస్పీ మొగళ్లయ్య, ఏఆర్ డి ఎస్ పి నరేందర్ రావు, చైల్డ్ వెల్ ఫేర్ చైర్ పర్సన్ సహదేవుడు, అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ వేణుగోపాల్, డిసిపిఓ నరసింహులు, సిడిపిఓలు, ఎన్.జీ.ఓలు , చైల్డ్ లైన్ సిబ్బంది, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి కేంద్రాన్ని తనిఖీ చేసిన కలెక్టర్

(మొదటి పేజీ తరువాయి)

కొనసాగుతున్న అంగన్ వాడీ కేంద్రాలు ఇది కాకుండా ఇంకా ఎక్కడ ఉన్నాయని డబ్ల్యు ఓ జయ ను ప్రశ్నించగా బీసీ కాలనీ తో పాటు జిల్లాలోని నర్వ మండలం యాంకీ గ్రామంలో మరొకటి ఉందని తెలిపారు. కానీ కంటైనర్ లో కేంద్రాన్ని కొనసాగించడం చాలా ఇబ్బందిగా ఉంటుందని జయ కలెక్టర్ కు విన్నవించారు.

## సంక్రాంతికి ఊరెళ్తున్నారా.. జరభద్రం : జిల్లా ఎస్పీ



**వనపర్తి టౌన్ మేజర్‌న్యూస్:** సంక్రాంతి పండుగ పిల్లలకు సెలవులుండటంతో చాలా మంది ప్రయాణాలు చేస్తారు. ఇదే అదనుగా దొంగలు చేతివాటం ప్రదర్శిస్తారు. ఊళ్లకు వెళ్లే వారు అప్రమత్తంగా ఉండాలని, ముందస్తుగా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపిఎస్ అన్నారు సంక్రాంతి పండుగ దృష్ట్యా చోరీల నియంత్రణకు అన్ని చర్యలు చేపట్టామని, ప్రజలను అప్రమత్తం చేస్తున్నామన్నారు. రాత్రి వేళల్లో వీధుల్లో గస్తీ ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ విషయంలో వనపర్తి జిల్లా పరిధిలోని ప్రజలు కూడా జాగ్రత్తలు తీసుకోవాలని ప్రజలకు అయన పలు సూచనలు చేశారు. సంక్రాంతికి ఊరెళ్లే వారికి పోలీసుల సూచనలు. దూర ప్రాంతాలకు వెళ్లేవారు తమ ఇంటి చిరునామా, ఫోన్ నెంబర్‌ను సంబంధిత పోలీసు స్టేషన్ అధికారులకు తెలపాలి. దీంతో వారి వివరాలను రిజిస్టర్‌లో నమోదు చేసుకుని ఊర్లెళ్లిన వారి ఇళ్లపై నిఘాను ఏర్పాటు చేస్తామని తెలిపారు. అనుమానాస్పద, కొత్త వ్యక్తుల కదలికలపై 100 డయల్ లేదా వనపర్తి పోలీసు వాట్సాప్ నెంబర్ 6303923200 కు సమాచారం ఇవ్వాలి.

## నేడు ఆశా వర్కర్ల సమస్యలపై ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్‌ల ముట్టడి

**పాలమూరు మేజర్ న్యూస్ :** ఆశా వర్కర్లకు కనీస వేతనాలు ఇవ్వాలని కోరుతూ తెలంగాణ హెల్త్ కమ్యూనిటీ ఆశా వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో నేడు జిల్లా లోని అన్ని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ ల ముట్టడి చేయనున్నామని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్. కురుమూర్తి గురువారం ప్రకటనలో తెలిపారు. 19 సంవత్సరాలుగా సేవలు అందిస్తున్న ఆశాలకు కనీస వేతనాలు అమలు కాక కుటుంబాలు పోషించు కోలేక పోతున్నారని పేర్కొన్నారు. మహబూబ్‌నగర్, జడ్చర్ల, దేవరకద్ర ఎమ్మెల్యే కాంపు ఆఫీస్‌ల ముట్టడి కార్యక్రమానికి ఆయా నియోజకవర్గపరిధిలోని ఆశాలందరూ పాల్గొని జయప్రదం చేయాలని ప్రకటనలో తెలిపారు.

## ఏదుట్లలో విద్యుత్ ఉప కేంద్రాన్ని ప్రారంభించిన ఉపముఖ్యమంత్రి



**గోపాలపేటమేజర్‌న్యూస్:** రైతుల అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీ నిరంతరం శ్రమిస్తుందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క పేర్కొన్నారు మండల పరిధిలోని ఏదుట్ల గ్రామంలో విద్యుత్ ఉపకేంద్రాన్ని గురువారం ఉదయం రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జి చిన్నారెడ్డి నాగర్ కర్నూల్ ఎంపీ మల్లు రవి వనపర్తి ఎమ్మెల్యే తుడి మెగా రెడ్డి రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివ సేన రెడ్డి తో కలిసి ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ప్రాంత రైతులకు వ్యవసాయ కొరకు విద్యుత్ కష్టాలు తీరుతాయని తెలిపారు విద్యుత్ కేంద్రాన్ని దాదాపు కోటి 96 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించామని తెలిపారు వ్యవసాయానికి కాకుండా గృహ అవసరాలకు కూడా ఉపయోగపడుతుందని చెప్పారు ఈనెల చివరకు రైతు భరోసా పథకాన్ని అమలు చేస్తున్నట్లు చెప్పారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర విద్యుత్ శాఖ సీఎం డిషర్అఫ్ అలీ జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి రావుల గిరిధర్ అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్ మహబూబ్నగర్ జిల్లా చైర్మన్ మామిళ్ళపల్లి విష్ణువర్ధన్ రెడ్డి విద్యుత్ శాఖ సిఈ బాలస్వామి డైరెక్టర్ కిషోర్ ఎస్‌సి రాజశేఖరం ఆర్డీవో సుబ్రహ్మణ్యం వనపర్తి మార్కెట్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్ఉమ్మడి మండలాల ఇన్చార్జి సత్య శిలా రెడ్డి ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు కోంకి వెంకటేష్ మండల ఉపాధ్యక్షుడు సుధాకర్ రావు.

## ఉలిగేపల్లిలో ప్రభుత్వ భూమిలో అక్రమ కట్టడాలు



**మల్దకల్ మేజర్‌న్యూస్:** జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండలం పరిధిలోని ఉలిగేపల్లి గ్రామంలోని 102 103 సర్వేనెంబర్ ప్రభుత్వ భూమిలో గ్రామస్తులకు పట్టాలిచ్చింది. అట్టి ప్రభుత్వ స్థలంలో కొంతమంది కబ్జాదారులు అక్రమంగా కట్టడాలను అనుమతి లేకుండా నిర్మాణాలు చేపడుతున్నారు. 1995లో పేదలకు ప్రభుత్వం ప్లాట్లను పంపిణీ చేసింది. సుమారు 85 ప్లాట్ లనుపంచింది. ప్రస్తుతం తిమ్మయ్య అనే వ్యక్తి తనకు ఇచ్చిన ప్లాట్లలో ఎన్ని నిర్మాణం తీసుకొని మళ్లీ ఇప్పుడు ఇంకొక ఇల్లు నిర్మాణం చేపడుతున్నాడు.పూర్తిగా అక్రమ నిర్మాణం ఎలాంటి పట్టాలు లేవు బిల్డింగ్ పర్మిషన్ లేకుండా నిజమైన లబ్ధి పట్టాదారులు ఈ ప్లాట్లు మావని అడిగితే బెదిరింపులు చర్యలకు పాల్పడుతున్నాడు. ఇవి గాక ఇంకా పది ప్లాట్లు కూడా అక్రమంగా ఆక్రమించుకొని పశువుల దొడ్డి ఏర్పాటు చేసుకున్నాడు. నిజమైన లబ్ధిదారులు మా ప్లాట్లు మాకు దక్కేలా న్యాయం చేసి అక్రమ కట్టడాన్ని ఆపి వారిపై చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు లక్ష్మమ్మ శాంతమ్మ తహసిల్దార్ కు ఫిర్యాదు చేశారు.ఈనెల 4వ తేదీన ఫిర్యాదు చేసిన కూడా అధికారులు పట్టించుకోవడం లేదని వారు ఆరోపించారు.

## కన్మనూర్ గ్రామంలో విజిలెన్స్ అధికారులు తనిఖీ

### - వాస్తవాలు నిజం చెప్పాలి నిఘా విభాగ కమిటీ చీఫ్ విజిలెన్స్ అధికారి ఎం.ఉమరాణి



**మరికల్ మేజర్‌న్యూస్:** మరికల్ మండలం కన్మనూర్ గ్రామంలో గురువారం విజిలెన్స్ అధికారులు పనికి ఆహార పథకంలో జరిగిన అవకతవకల గురించి తనిఖీ నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా చీఫ్ విజిలెన్స్ అధికారి ఎం.ఉమరాణి మాట్లాడుతూ బాధితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎంక్వయిరీ చేయడానికి, నిజ నిజాలు కనుక్కోవడానికి పరిశీలన చేయడానికి వచ్చినామని అన్నారు. అనంతరం రిజిస్టర్ పరిశీలించి, పని చేసే వారికి వేతనం చెల్లించాలని, పని చేసిన వారి సంతకాలు ఉండాలని మైనర్లు, వయోవృద్ధుల పేర్లు రికార్డులు తేలితే శాఖకు సంబంధించిన అధికారులపై వేటు వేయడం జరుగుతుందని హెచ్చరించారు. గ్రామాలలో సమస్యలు పరిష్కారం కాకపోతే మండల ఎంపీడీవో, డిఆర్డిఓ, పంచాయతీరాజ్, కలెక్టర్, కమిషనర్లు, తదితర శాఖలు ఉంటాయని గ్రామ ప్రజలకు తెలిపారు. కంప్లైంట్ దారులు వరప్రసాద్ గౌడ్, రఘుపతి రెడ్డి, విజిలెన్స్ అధికారులకు తాము దరఖాస్తులు ఇస్తే చెత్త కుండీలో వేయడం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. దరఖాస్తుదారులు మాట్లాడుతూ కన్మనూర్ గ్రామంలో ప్రజా ప్రతినిధులు అండదండలతో అధికారుల అండదండలతో 2.75 కోట్లు ఉపాధి హామీ పథకం కింద చెట్లు నాటకుండా బిల్లులు డ్రా చేయడం ఎంత వరకు సమంజసమని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. పూర్తి సమాచారం సేకరించి అధికారులు అవినీతికి పాల్పడి రుజువైనచో రికవరీ డబ్బులు వారి నుంచి రప్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో చీఫ్ విజిలెన్స్ ఎం.ఉమారాణి, డైరెక్టర్ కే.ఉష, అసిస్టెంట్ డైరెక్టర్ ఎం.శైలజ, అసిస్టెంట్ కే.రమణ, టైపిస్ట్ రాజీవి, ఉపాధి హామీ విచారణ కమిటీ సభ్యులు ఎంపీడీవో కొండన్న, ఫీల్డ్ అసిస్టెంట్ మతిన్, గతంలో పనిచేసిన ఎంపీడీఓ యశోదమ్మ, ఫీల్డ్ అసిస్టెంట్లు పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ కూలీలు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## స్వామి వివేకానంద ముందు జయంతి ఉత్సవాల్లో పాల్గొన్న సంకపురం రాముడు






**ఐజ మేజర్‌న్యూస్:** జోగులాంబ గద్వాల జిల్లా ఐజ మండల పరిధిలోని కాకతీయ పాఠశాలలో స్వామి వివేకానంద జయంతి ఉత్సవాలలో పాల్గొన్న సంకపురం రాముడు, బిఆర్ఎస్వి జోగులాంబ గద్వాల్ జిల్లా కోఆర్డినేటర్ కురువపల్లయ్య లు పాల్గొన్నారు. సంకాపురం లక్ష్మణ్ కరస్పాండెంట్ రవి మరియు సంకాపురం రామకృష్ణ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద జయంతి ఉత్సవాల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్న సంగపురం రాముడు, గద్వాల్ జిల్లా కోఆర్డినేటర్ కురువ పల్లయ్య లు ముందుగా స్వామి వివేకానంద చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం సంకపురం రాముడు మాట్లాడుతూ యువత స్వామి వివేకానంద వారిని ఆదర్శంగా తీసుకొని ముందుకెళ్తే ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారు అని అన్నారు. శాంతి సహనం ప్రేమ ఆప్యాయతలతో యువత స్వామి వివేకానంద ని ఆదర్శంగా తీసుకొని ముందుకెళ్లాలని అన్నారు. తదనంతరం పాఠశాల ఉపాధ్యాయులకు, విద్యార్థులకు స్వామి వివేకానంద జయంతి సందర్భంగా శుభాకాంక్షలు తెలిపి అభినందనలు తెలిపారు. పాఠశాల విద్యార్థులకు స్వామి వివేకానందుని పుస్తకాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో కురువ పుల్లయ్య తో పాటు మాజీ సింగిల్ విండో మాజీ చైర్మన్ సంకపురం రాముడు, రెడ్ క్రాస్ సొసైటీ తాహేర్, నౌరోజి క్యాంప్ మాజీ సర్పంచ్ భద్రయ్య,సంకాపురం గ్రామ మాజీ ఉప సర్పంచ్ ఈశ్వర్, సుధాకర్ గౌడ్, మాధవ్, జయరాములు, బజారి, సత్యనారాయణ,అడ్వకేట్ దామోదర్, అగ్గి గోపాల్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## మిగులు విద్యుత్తును ఇతర రాష్ట్రాలకు ఇస్తాం

(మొదటి పేజీ తరువాయి)

ఇందుకు యాదాద్రి, భద్రాద్రి విద్యుత్ ప్లాంట్లల్లో ఉత్పత్తిని దుబాటులోకి తీసుకురావడం జరిగిందన్నారు. వనపర్తి జిల్లాలో నేడు రెండు విద్యుత్ ఉప కేంద్రాలను ప్రారంభించడంతో పాటు మరో ఏడూ విద్యుత్ ఉప కేంద్రాలకు శంకుస్థాపన చేసుకోవడం జరిగిందన్నారు. వనపర్తి జిల్లాలో విద్యుత్ తీగలు లైన్ మార్చడం, స్తంభాలు మార్చడం వంటింకార్యక్రమాలకి ఇప్పటికీ రూ. 45 కోట్లు మంజూరు చేసినట్లు తెలిపారు. రైతు భరోసా పై ప్రజాభిప్రాయ సేకరణ చేసి ప్రతి వ్యవసాయ యోగ్యమైన భూమికి సంవత్సరానికి 12 వేల రూపాయల చొప్పున రైతు భరోసా ఇచ్చేందుకు క్యాబినెట్లో ఆమోదం తీసుకోవడం జరిగింది అన్నారు. జనవరి 26 నుండి అర్హులైన ప్రతి రైతుకు 12 వేల రూపాయలు రైతు భరోసాగా ఇవ్వడం జరుగుతుందన్నారు. భూమి లేని రైతు కూలీలకు సంవత్సరానికి 12 వేల రూపాయలు ఇచ్చే ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాన్ని జనవరి 26 నుండి ప్రారంభించడం జరుగుతుందన్నారు. ఇచ్చిన మాట ప్రకారం రెండు లక్షల రైతు రుణమాఫీ చేయడం జరిగిందని, ఇంకా ఎవరైనా రుణమాఫీ కానివారు ఉంటే వారికి సైతం రుణమాఫీ చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర ఆబ్కారీ, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ ఎన్ని సమస్యలు ఉన్నా రైతాంగానికి ఉచిత విద్యుత్ అందించడం జరుగుతుందన్నారు. ఉచిత విద్యుత్తు అనేది అప్పటి రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి ప్రారంభించారని గుర్తు చేశారు. ట్రాన్స్ఫార్మర్ కొరకు దరఖాస్తు చేసుకున్న ప్రతి రైతుకు ట్రాన్స్ఫార్మర్ ఇవ్వడం జరుగుతుందన్నారు. ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు జి. చిన్నా రెడ్డి మాట్లాడుతూ ఉమ్మడి పాలమూరు జిల్లా అభివృద్ధికి ఆర్థిక శాఖ మంత్రి హామీతో రాష్ట్ర ముఖ్యమంత్రి ఈ అయిదు సంవత్సరాల్లో లక్ష కోట్లు మంజూరు చేయడం జరుగుతుందని హామి ఇచ్చారని గుర్తు చేశారు. లక్ష కోట్ల నిధులతో ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసుకొని రాష్ట్రంలో ముందు వరసలో పెట్టడం జరుగుతుందని పేర్కొన్నారు. నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు మల్లు రవి మాట్లాడుతూ రైతులకు ఇరిగేషన్ ఎంత ముఖ్యమో విద్యుత్ అంతే ముఖ్యమని చెప్పారు. ఈనెల చివర్లో జిల్లాలో భారీ రుణ మేలా, భారీ జాబ్ మేళ, స్కిల్ డెవలప్మెంట్ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. స్థానిక శాసనసభ్యులు తుడి మెగా రెడ్డి మాట్లాడుతూ అడిగిన వెంటనే వనపర్తి జిల్లాలో విద్యుత్ సమస్యల నివారణకు రూ. 40 కోట్లు మంజూరు చేశారని నేడు మరో 24 కోట్లతో విద్యుత్ ఉప కేంద్రాలకు ప్రారంభోత్సవాలు, శంఖుస్థాపనలు చేసినందున ఉప ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలిపారు. జిల్లాలో 14 సంక్షేమ వసతి గృహాలు అద్దె భవనాల్లో ఉన్నాయని వాటిని స్వంత భవనాలు నిర్మించుకునేందుకు రూ. 92 కోట్ల నిధులు మంజూరు చేయాలని ఉప ముఖ్యమంత్రిని కోరారు. పెబ్బేరు లో ఒక సబ్ స్టేషన్, 30 పడకల వైద్య ఆరోగ్య కేంద్రం, ఘనపూర్ లో డిగ్రీ కళాశాల మంజూరు చేసేందుకు చర్యలు తీసుకోవాలని మంత్రిని కోరారు. అదేవిధంగా వనపర్తి మున్సిపాలిటీ ని గ్రెడ్ 3 నుండి గ్రేడ్ 2 కు మార్చాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ ఏర్పడిన సంవత్సర కాలంలో రైతు సంక్షేమం, వ్యవసాయ అభివృద్ధికి రూ. 78 వేల కోట్లు ఖర్చించేసిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర విద్యుత్ శాఖ సిఎండి ముషారఫ్ అలీ, జిల్లా కలెక్టర్ ఆదర్ష్ సురభి, జిల్లా ఎస్పీ గిరిధర్ రావుల, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంచిత్ గంగ్వార్, , మహబూబ్నగర్ జిల్లా డీసీసీబీ చైర్మన్ మామిళ్ళపల్లి విష్ణువర్ధన్ రెడ్డి, విద్యుత్ శాఖ సీఈ యు. బాలస్వామి, డైరెక్టర్ నందకిషోర్, ఎస్ ఈ రాజశేఖరం, ఆర్డీవో సుబ్రహ్మణ్యం, జిల్లా అధికారులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం



**నవాబుపేట్ మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని కారుకొండ గ్రామంలో బీసీ కాలనీలో సీసీ రోడ్డు పనులు గురువారం ప్రారంభమయ్యాయి.ఈ కార్యక్రమానికి హాజరైన మార్కెట్ కమిటీ చైర్మన్ హరలింగం పూజా కార్యక్రమంలో పాల్గొని, పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జడ్చర్ల శాసనసభ్యు అనిరుద్ రెడ్డి, మాజీ డిసిసి అధికార ప్రతినిధి దుష్యంత్ రెడ్డిల ఆదేశానుసారం రోడ్డు పనులు ప్రారంభించామని, వారి సహాయ సహకారాలతో నవాబుపేట్ మండలంను అన్ని విధాల అభివృద్ధి చేసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు భూపాల్ రెడ్డి,పోలీస్ విక్రమ్, మండల కాంగ్రెస్ పార్టీ యువజన అధ్యక్షులు నీలకంఠం,కారుకొండ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడలు శ్రీనివాసులు గౌడ్, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ నరసింహులు, రాములు, వడ్ల లక్ష్మయ్య, చిర్ప సత్యం, కొల్లి నర్సింలు, ఎరుకలి రాము,గ్రామ పెద్దలు, యువకులు, తదితరులు పాల్గొన్నారు.

## ఉపముఖ్యమంత్రికి ఘనస్వాగతం



**కల్వకుర్తి మేజర్‌న్యూస్:** తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు బట్టి విక్రమార్క వనపర్తి పర్యటనలో భాగంగా కల్వకుర్తి మీదుగా బయలుదేరుతున్న బట్టి విక్రమార్కకు గురువారం కల్వకుర్తి కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనస్వాగతం పలికారు. ఉప ముఖ్యమంత్రితో పాటు నాగర్‌కర్నూల్ పార్లమెంటు సభ్యులు మల్లురవిని గజమాలతో సత్కరించారు, పాలమూరు చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసి నివాళులర్పించారు, రెండు లక్షల రుణమాఫీ కానీ రైతులకు వెంటనే రుణమాఫీ చేయాలని బ్లాక్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో అధ్యక్షులు కాయితి విజయ్ కుమార్ రెడ్డి ఉపముఖ్యమంత్రికి వినతి పత్రం అందజేశారు, పెండింగ్‌లో ఉన్న పాల బిల్లులు కూడా రైతులకు అందేలా చూడాలని కోరారు, ఈ కార్యక్రమంలో పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ మెంబర్ ఠాకూర్ బాలాజీ సింగ్, నాయకులు ఆనంద్ కుమార్, విజయ్ కుమార్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, మిరియాల శ్రీనివాస్ రెడ్డి, చంద్రకాంత్ రెడ్డి, పుస్తకాల రాహుల్, రమకాంత్ రెడ్డి, చిత్తారి శ్రీను, చిన్న, సంతు యాదవ్, పర్వపాకుల శేఖర్, సైదులు యాదవ్, బాల్ రాజ్, వెంకటేష్, దున్న సురేష్, గణేష్, పాండురంగారెడ్డి, పార్టీ కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## పారదర్శకంగా బిజెపి మండల,పట్టణ కమిటీల ఎన్నిక : ఎన్నికల ఇచార్జి చింతల



**నారాయణపేటజిల్లా ప్రతినిధి మేజర్‌న్యూస్:** నారాయణపేటజిలాలో మండలాలు, పట్టణ అధ్యక్షుల ఎంపిక పూర్తి పారదర్శకంగా ఎంపిక చేసినట్లు జిల్లా బిజెపి సంస్థాగత ఎన్నికల ఇంచార్జి మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి తెలిపారు. గురువారం జిల్లా బిజెపి అద్యక్షుడు పి.శ్రీనివాసులు, సహాయ ఎన్నికల ఇంచార్జి గోవర్ధన్ గౌడ్ తో కలిసి నారాయణపేట జిల్లా లోని అన్ని మండలాలు, పట్టణ అధ్యక్షులను ప్రకటించారు. అద్యక్షుల ఎంపిక సామాజిక వర్గాలకు పూర్తి సామర్థ్యాన్ని పరిగణలోకి తీసుకుని ప్రజాస్వామ్య బద్దంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. జిల్లాలోని నారాయణపేట పట్టణ అధ్యక్షుడు గా పోషల్ వినోద్ కుమార్,మక్తల్ పట్టణ అధ్యక్షులుగా రాజశేఖర్ రెడ్డి, కోషిగి అధ్యక్షుడుగా పి.ప్రశాంత్ లను ఎన్నికు న్నట్లు ప్రకటించారు.అలాగే నారాయణపేట మండలం అధ్యక్షులుగా సి.ఎచ్. జ్యోతి, దామరిగిద్ద సంజీవ్ గౌడ్,మరికల్ ఎం.విష్ణు గోపాల్,ధన్వాడ శివరాజ్, కోయిల్ కొండ మధుసూదన్ రెడ్డి,మక్తల్ ప్రతాప్ రెడ్డి,మాగనూర్,కృష్ణ ఎన్.నర్సప్ప, ఆత్మకూర్ అశోక్ భూపాల్, అమరిచింత మంగ లావణ్య,నర్వ అజిత్ సింహ రెడ్డి,మద్దూరు కమ్మరి శంకర్,దౌల్తాబాద్ అశోక్ అధ్యక్షులుగా ఎంపికైనట్లు తెలిపారు.ఈ సందర్భంగా వారిని ఘనంగా సన్మానించారు.పార్టీ పటిష్టత కోసం రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి గెలుపు కోసం కృషి చేయాలని కోరారు.

## బిజేపి పట్టణ నూతన అధ్యక్షులుగా పోషల్ వినోద్ కుమార్



**నారాయణపేటటౌన్ మేజర్‌న్యూస్:** భారతీయ జనతపార్టీ జిల్లాలోని పట్టణలకు మండలకేంద్రానికి సంబంధించి నూతన అధ్యక్షులను గురువారం రోజు ప్రకటించడం జరిగింది. అందుకు నారాయణపేట పట్టణ అధ్యక్షులుగా స్థానికనికి చెందిన పోషల్ వినోద్ కుమార్‌ను ఎన్నుకోవడంతో ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిజెపిపార్టీలో మామూలు కార్యకర్తగా మొదలుకొని బూత్ ప్రెసిడెంట్ యువ మోర్చా ప్రెసిడెంట్ గా బీజేవైఎం మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లా వైస్ ప్రెసిడెంట్ గా పట్టణంలోని 6 వ వార్డు కౌన్సిలర్ గా పనిచేయడం జరిగిందని తెలిపారు. నేడు పార్టీ గుర్తించి మున్సిపాలిటీ అధ్యక్షుడిగా ఎన్నుకోవడం మరింత నాపై బాధ్యత పెంచిందన్నారు. రాబోవు నారాయణపేట మున్సిపాలిటీ ఎన్నికల్లో బిజెపి పార్టీ జెండా ఎగరేసి దిశగా ముందుకు సాగుతానని అందుకు నిరంతరం కృషి చేస్తానని అన్నారు. పార్టీ పెద్దలకు ప్రతి కార్యకర్తలకు ధన్యవాదాలు తెలియజేశారు.

# అభివృద్ధి పనులను నాణ్యతతో వేగవంతంగా పూర్తి చేయాలి : కలెక్టర్ బాధావత్ సంతోష్



**వంగూరు మేజర్ న్యూస్ :** కొండారెడ్డిపల్లి గ్రామంలో వివిధ ప్రభుత్వ శాఖల ఆధ్వర్యంలో చేపడుతున్న అభివృద్ధి పనులను నాణ్యతతో వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను జిల్లా కలెక్టర్ బాధావత్ సంతోష్ ఆదేశించారు. గురువారం మండలంలోని కొండారెడ్డిపల్లి గ్రామంలో కొనసాగుతున్న అభివృద్ధి పనులను జిల్లా కలెక్టర్ బాధావత్ సంతోష్ పరిశీలించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేసిన నాలుగు వరుసల రోడ్డు నిర్మాణం మిల్క్ బల్క్ కూలింగ్ సెంటర్ పనుల పురోగతిని గ్రామంలో చేపట్టిన అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సెంట్రల్ లైటింగ్ మిషన్‌భగీరథ పైపులైన్ పనులను పరిశీలించారు. అనంతరం గ్రామపంచాయతీ కార్యాలయంలో సంబంధిత శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రతి శాఖ పనులపురోగతి ఎదుర్కొంటున్న సమస్యలు వాటి పరిష్కార మార్గాలు వంటి అంశాలను చర్చించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అభివృద్ధి పనుల నిర్మాణంతో పరిమితం కాకుండా వాటి నాణ్యతపై కూడా సంబంధిత శాఖల అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆయన స్పష్టం చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో సౌకర్యాల పటిష్టత ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరుస్తుందని అందుకు అధికారులు సమన్వయం చేసి పనులు పూర్తి చేయాలని తెలిపారు. పైలెట్ ప్రాజెక్టుగా చేపట్టిన సోలార్ విద్యుత్ ఉత్పత్తి గ్రామాభివృద్ధికి దోహదపడుతుందని తద్వారా గ్రామస్తులకు ప్రాముఖ్యత కలిగిన సౌకర్యాలు అందుబాటులోకి వస్తాయని తెలిపారు. అధికారులు నిర్దిష్ట లక్ష్యాలు నిర్దేశించి వాటి సాధనకు కట్టుదిట్టమైన ప్రణాళికలు రూపొందించుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రత్యేక అధికారి జివి రమేష్ కల్వకుర్తి ఆర్డీవో శ్రీనివాస్ మండల తహసీల్దార్ మురళీమోహన్ ఎంపీడీవో విజయభాస్కర్ ఆర్ అండ్ బిఈఈ నరేందర్ రెడ్డి ఏఈ లక్ష్మీపతి పంచాయతీ రాజ్ డి ఈ చంద్రకళ ఏఈ మణిపాల్ విద్యుత్ శాఖ ఏఈ మేఘనాథ్ మిషన్ భగీరథ ఏఈలు సూర్య రితీష్ గ్రామస్తులు పాల్గొన్నారు.

# హామీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం

### - స్థానిక ఎన్నికల్లో సత్తా చాటాలి - బిజెపి మాజీ ఎమ్మెల్యే చింతల



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నింటినీ అమలు చేయడంలో పూర్తిగా కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం అయిందని బిజెపి మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి, నారాయణపేట జిల్లా బిజెపి అద్యక్షుడు పగుడాకుల శ్రీనివాసులు,రాష్ట్ర కిసాన్ మోర్చా కార్యదర్శి గోవర్ధన్ గౌడ్ అన్నారు. అన్నివర్గాలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చి మోసం చేసిందని విమర్శించారు. గురువారం నారాయణపేటలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ నట్టేట ముంచిందని బిజెపి జిల్లా లీగల్ సెల్ కన్వీనర్ నందు నామాజీ ఒక ప్రకటనలో విమర్శించారు. ఈ ప్రభుత్వం రైతులు, మహిళలు, నిరుద్యోగులు, విద్యార్థులు, కార్మికులను మోసం చేసింద న్నారు. రైతులకు2 లక్షల వరకు రుణమాఫి చేస్తామని ఆశ చూపి ఎన్నో కొర్రీలు పెట్టి నేటి వరకు ఇచ్చిన హామీ మేరకు 2లక్షల రుణమాఫి చేయలేదని అన్నారు.అలాగే పంట పెట్టుబడికి రైతు భరోసా కింద ఎకరాకు 15 వెలు ఇస్తామని చెప్పి ఒక ఏడాది రైతు భరోసా ఎగ్గొట్టి ఇప్పుడు ఎకరాకు 12 వేలు మాత్రమే ఇస్తామని చావు కబురు చల్లగా చెప్పారని విమర్శించారు.మొదట వరి ధాన్యానికి బోనస్ 5వందలు ఇస్తామని తరువాత కేవలం సన్న ధాన్యానికి మాత్రమే బోనస్ అంటు ఈ ప్రభుత్వం తిరకాసు పెట్టిందని అయినా నేటికీ బోనస్ డబ్బులు రైతు ఖాతాలో జమచేయక పోవడం చూస్తే ఈ ప్రభుత్వానికి రైతుల పట్ల ఎంత చిత్తశుద్ధి ఉందో అర్థం చేసుకోవచ్చునని అన్నారు.అలాగే మహిళలకు నెలకు 2500,నిరుద్యోగ బృతి, పింఛన్లు, పెంపు, విద్యార్థులకు స్కూటీలు, పెదలకు ఇళ్లు ఇలా అనేకంగా హామీలు ఇచ్చి అందరినీ మోసం చేసిందని విమర్శిం చారు. కేంద్ర ప్రభుత్వం నిధులతోనే గ్రామాలు,పట్టణాలు అభివృద్ధి చెందుతున్నాయి అన్నారు. నేటికీ రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి కోసం నయా పైసా ఇవ్వలేదని పైగా కేంద్రం ఇస్తున్న నిధులను బదిలీ చేస్తూ తామే అభివృద్ధి చేస్తున్నామని గొప్పలు చెప్పుకుంటున్నారు అన్నారు.వాస్తవానికి కాంగ్రెస్,బి ఆర్ ఎస్ ఎప్పుడు కలిసి కుమ్మక్కు రాజకీయాలు చేస్తున్నాయని అన్నారు.కానీ ఆరెండు పార్టీలో బిజెపి ఒకరితో ఒకరు కలిసి రాజకీయాలు చేస్తున్నాయని అనడం విడ్డూరంగా ఉందన్నారు.విటి బాగోతాలు ప్రజలకు వివరించి కార్యకర్తలు రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటి బిజెపి గెలుపుకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.

## పోలీసు సేవలపై ప్రజా అభిప్రాయం వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించిన జిల్లా ఎస్పీ

### - మీ అభిప్రాయాలు మాకెంతో విలువైనవి - జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** తెలంగాణ రాష్ట్ర డీజీపీ జితేందర్ గురువారం రోజు మధ్యాహ్నం అన్ని జిల్లాల ఎస్పీలు సిపిలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి తెలంగాణ పోలీసుల సేవల పై ప్రజాభిప్రాయ సేకరణ సంబంధించి క్యూఆర్ కోడ్ ను వాల్పోస్టర్ ను వర్చువల్ గా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ పాల్గొన్నారు. అనంతరం జిల్లా పోలీస్ కార్యాలయంలో తెలంగాణ పోలీస్ సిటిజెన్ ఫీడ్ బ్యాక్ (పోలీసు సేవలపై ప్రజల అభిప్రాయం) సంబంధించిన వాల్ పోస్టర్ ను ఆవిష్కరించిన జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా తెలంగాణ పోలీస్ సేవలపై జిల్లా ప్రజల అభిప్రాయాలను సేకరించడం జరుగుతుంది అందుకు సంబంధించిన ప్రజాభిప్రాయ సేకరణ వాల్ పోస్టర్ ను ఈరోజు ఆవిష్కరించడం జరిగిందని ఈ వాల్ పోస్టర్ నందు క్యూఆర్ కోడ్ ను స్కాన్ చేసి లింక్ (https://qr.me-qr.com/aZMTxHDm) ఓపెన్‌చేసి అందులో తెలుపబడిన విధంగా ఫిర్యాదులు, ఎఫ్.ఐ.ఆర్, ఈ–చలాన్ (ట్రాఫిక్ ఉల్లంఘనలు ), పాస్ పోర్ట్ ధ్రువీకరణ ఇతర అంశాల పై జిల్లా ప్రజలు తమ అభిప్రాయాలను తెలపాలని కోరారు. ప్రజల అభిప్రాయాలు తమకు ఎంతో విలువైనవని ఎస్పీ తెలిపారు. అదేవిధంగా ఈ వాల్ పోస్టర్లను ప్రతి పోలీస్ స్టేషన్ ముందల జన సామర్థ్యం గల ప్రదేశాలలో ఏర్పాటు చేయాలని పోలీసు అధికారులకు ఆదేశాలు ఇవ్వడం జరిగిందని తెలిపారు. అదనపు ఎస్పి ఎండీ రియాజ్ హుల్ హక్, టౌన్ సిఐ శివ శంకర్, ఐటీ కోర్ ఎస్ఐ వసంత పాల్గొన్నారు.

## సాంకేతిక పరిజ్ఞానం పై విద్యార్థులకు అవగాహన : జిల్లా కలెక్టర్ బి ఎం.సంతోష్



**ఆలంపూర్ మేజర్ న్యూస్ :** అబ్దుల్ కలాం స్ఫూర్తితో విద్యార్థులు సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన సామర్థ్యం పెంపొందించుకొనాలని జిల్లా కలెక్టర్ బి.ఎం. సంతోష్ అన్నారు. గురువారం స్థానిక ఇండోర్ స్టేడియం గ్రౌండ్లో పాఠశాల విద్యార్థులకు సైన్స్ మరియు టెక్నాలజీ పై అవగాహన కల్పించాలనే ఉద్దేశంతో నిర్వహించిన కలాం స్ఫూర్తి యాత్ర కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా కలెక్టర్ సంతోష్ మాట్లాడుతూ, ఏపీజే అబ్దుల్ కలాంతో పాటు ఇస్రో శాస్త్రవేత్తలు స్వయంగా తను కూడా ప్రభుత్వ పాఠశాలలో చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగడం జరిగిందన్నారు. నేటి సమాజంలో విద్యార్థులు వైజ్ఞానికత,నూతన ఆవిష్కరణలు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించుకొని కలాం కన్న కలలను సహకారం చేసి శాస్త్రవేత్తలుగా ఎదగాలన్నారు. ఫ్లో బస్సు ద్వారా రోబోటిక్స్ 3డి, ప్రింటింగ్ ఏఆర్, విఆర్, ఎంఎల్ వంటి సాంకేతికత పరిజ్ఞానాన్ని పెంపొందించు కోవాలన్నారు. ప్రస్తుత సమాజంలో ప్రతి ఒక్కరు మొబైల్ వినియోగించడం జరుగుతుందని, రాబోవు రోజులలో అన్ని పనులను రోబోటిక్ ద్వారా చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ యాత్ర ద్వారా ఆధునిక సాంకేతికతను నేరుగా పాఠశాలల విద్యార్థుల వద్దకు తీసుకువెళ్లి వారికి ప్రేరణ కల్పించడం సంతోషించదగ్గ విషయం అన్నారు. విద్యార్థులు సాంకేతికత పట్ల అవగాహన పెంపొందించుకొని కలాం స్ఫూర్తితో ముందుకు సాగాలని, సైంటిస్టులుగా ఎదగాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఫ్లో బస్సులో ఏర్పాటు చేసిన టెక్నాలజీని శాసనసభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డితో కలిసి కలెక్టర్ వీక్షించారు. విద్యార్థులకు ఈ సాంకేతికత ఎంతగానో ఉపయోగపడుతుందని, రాష్ట్రంలోని అన్ని జిల్లాలలో ఈ యాత్ర విజయవంతంగా నిర్వహించి విద్యార్థులకు అవగాహన కల్పించాలని కలాం స్ఫూర్తి యాత్ర నిర్వహకులకు సూచించారు. గద్వాల శాసనసభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి మాట్లాడుతూ, అబ్దుల్ కలాం కళలను సహకారం చేసేందుకు ఆధునిక సాంకేతికత పరిజ్ఞానాన్ని పాఠశాల విద్యార్థులకు ప్రేరణ కల్పించాలనే ఉద్దేశంతో కలాం స్ఫూర్తి యాత్ నిర్వహించడం ముఖ్య ఉద్దేశం అన్నారు. నేటి సమాజం సాంకేతికంగా ఎంతగానో అభివృద్ధి చెందిందని, నేడు దేశం ప్రపంచ దేశాలతో పోటీ పడుతుందని, దేశాభివృద్ధికి సాంకేతికత ఎంతో అవసరమని, సాంకేతిక పరిజ్ఞానాన్ని విద్యార్థులు పెంపొందించుకొని దేశాభివృద్ధికి పాటుపడాలన్నారు. కలాం స్ఫూర్తి యాత్రలో భాగంగా బస్సులో ఏర్పాటు చేసిన 16 అంశాలతో కూడిన సాంకేతిక పరిజ్ఞానాన్ని తిలకించే విద్యార్థులు అవగాహన కల్పించుకోవాలన్నారు. వంద మంది చేసే పనిని ఈరోజు ఒక కంప్యూటర్ ద్వారా నిర్వహించడం జరుగుతుందని, రాబోవు రోజులలో సాంకేతికంగా ఇంకా ఎంతో అభివృద్ధి చెందాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులచే ముఖ్య అతిథులకు ఘనంగా మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన సంక్షేమ శాఖ అధికారి జితేందర్, ఉపాధ్యాయులు స్థానిక ప్రజా ప్రతినిధులు, కళ స్ఫూర్తి యాత్ర సీఈఓ మధులాష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## వరి విత్తన ఖర్చు తక్కువ.. ఆదాయం ఎక్కువ

### - మండల వ్యవసాయ అధికారి అరవింద్



**అమరచింత, మేజర్ న్యూస్:** రైతులు వరి సాగు చేయుటలో మెళుకువలను పాటించాలని అమరచింత మండల వ్యవసాయ అధికారి అరవింద్ గురువారం మండలపరిధిలోని ధర్మాపూర్‌లో రైతులతో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా అరవింద్ రైతులకు అవగాహన కల్పిస్తూ వరిసాగులో విత్తనం ఖర్చు తగ్గించుకోవడానికి విత్తనాన్ని నేరుగా వెదజల్లే పద్ధతిలో రైతులు వరి పంటలను సాగు చేసుకోవాలని అవగాహన కల్పించారు. వరి నాటు వేయడానికి కూలి ఖర్చులు, ఇతర ఖర్చులను తగ్గించు కోవడానికి రైతులందరూ వరి విత్తనాలను నేరుగా ఎదజల్లే పద్ధతులలో వరి సాగును చేసుకోవాలని కోరారు. జాతీయ ఆహార భద్రత పథకంలో భాగంగా ధర్మపూరులో రైతులతో క్షేత్ర ప్రదర్శన చేశారు. వరి సాగు భూమిలో నేరుగా వరి విత్తనాన్ని వెదజలినట్లయితే అధిక ఆదాయం వస్తుందని రైతులకు ఆయన సూచించారు. ఈ విధంగా వరి సాగును చేసినట్లయితే 10-15 కేజీల విత్తనం సరిపోతుందని, రైతులకు నారు పెంచే పని ఉండదని, నాటు వేసేది ఉండదని, అధిక కూలి ఖర్చులు తగ్గుతావని అరవింద్ రైతులకు అవగాహన కల్పించారు. ఈ పద్ధతి ద్వారా వరి దిగుబడి 2-3 క్వింటాలు ఎక్కువగా వస్తుందని తెలిపారు. రైతులందరూ వరి సాగు ఖర్చులను తగ్గించుకుని ఆదాయాన్ని పెంచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ విస్తరణ అధికారి హరిత, గ్రామ రైతులు పాల్గొన్నారు.

## కురుమూర్తి స్వామి గిరి ప్రదక్షణను విజయవంతం చేద్దాం : గోపాలకృష్ణ గురుస్వామి



**మదనాపురం మేజర్ న్యూస్ :** ఈ నెల 11 వ తేదీ శనివారం పేదల తిరుపతి గా పేరొందిన శ్రీ కురుమూర్తి స్వామి క్షేత్రం లో సాక్షాత్తు తిరుమల తిరుపతి వెంకటేశుడే మనకోసం ఇక్కడ వెలిసాడాని అంతటి మహిమ గల కొండచుట్టూ పాలమూరు జిల్లా విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో నిర్వహించ తలపెట్టిన గిరిప్రదక్షణ కార్యక్రమంలో సమస్త అయ్యప్ప భక్తులు, శివ స్వాములు, హిందూ బంధువులు అందరూ తప్పక పాల్గొనాలని హిందూ బంధువులందరూ మమేకమై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అయ్యప్ప సేవాసమితి, శ్రీ భూతనాధ అయ్యప్ప అన్నప్రసాద క్షేత్ర వ్యవస్థాపకులు శ్రీ గోపాలకృష్ణ గురుస్వామి పిలుపునిచ్చారు. కార్యక్రమంలో అయ్యప్ప సేవాసమితి అధ్యక్షులు శ్రీ ధూపం నాగరాజు గురుస్వామి, ప్రధాన అర్చకులు జంగం నటరాజ్, సత్యం సాగర్, వేముల సుధాకర్ రెడ్డి, భీమ కిషోర్, దాసరి సురేష్ మరియు అయ్యప్ప భక్తులు , శివ భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి కేంద్రంలో పలకలు పంపిణీ



**అమరచింత, మేజర్ న్యూస్:** అమరచింత మున్సిపాలిటీ లోని బీసీ కాలనీలో ఉన్న ఒకటో నెంబర్ అంగన్వాడి కేంద్రంలో గురువారం దేశాయి ప్రకాశ్ రెడ్డి సేవా సమితి అధ్యక్షుడు సయ్యద్ కలాం పాష ఆధ్వర్యంలో కిషోర బాల బాలికలకు పలకల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ నాగేంద్రమ్మ, ఆయా నిర్మలమ్మ తదితరులు పాల్గొన్నారు.

## మహానంది జాతీయ పురస్కారానికి ఎంపికైన డిజె క్రాంతి మాస్టర్



**తెలకపల్లి మేజర్ న్యూస్ :** తెలకపల్లి మండల కేంద్రానికి చెందిన డిజె క్రాంతి మాస్టర్ జాతీయ పురస్కారానికి ఎంపిక అయ్యాడు. తెలుగు వెలుగు సాహితీ వేదిక విరాట్ విశ్వ విజ్ఞాన ఆధ్యాత్మిక ధార్మిక కళాపరిషత్ సంయుక్త ఆధ్వర్యంలో లిస్వామి వివేకానంద జయంతి సందర్భంగా సాంస్కృతిక ఉత్సవాలు 2025 పురస్కరించుకొని తెలుగు వెలుగు మహానంది జాతీయ పురస్కారాన్నికి డిజె క్రాంతిని ఎంపిక చేసినట్లు తెలుగు వెలుగు సాహితీవేదిక స్వచ్ఛంద సేవా సంస్థ ఫౌండర్ ఆఫ్ జాతీయ చైర్మన్ బ్రహ్మశ్రీ పోలోజు రాజకుమార్ ఒక ప్రకటనలో తెలియజేశారు. జానపద నృత్యంలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచినందుకుగాను కోలాటకళా రంగంలో విశేష కృషి చేసినందుకు రాష్ట్ర స్థాయిలో కోలాటం బృందాలను ఏర్పాటు చేసి ఎన్నో ప్రదర్శనలు ఇవ్వడం చేత జాతీయపురస్కారానికి ఎంపిక చేసినట్లు ప్రకటించారు. తేదీ 11 జనవరి 2025 శనివారం రోజున ఉదయం 10 గంటలకు త్యాగరాయ గణ సభ కళా వెంకట దీక్షలు కళావేదికలో జరిగే తెలుగు వెలుగు మహానంది మయూరి జాతీయ పురస్కారాల ప్రధానోత్సవం కార్యక్రమంలో ముఖ్య అతిథుల చేతుల మీదుగా పురస్కారాన్ని అందజేయించడం జరుగుతుందని తెలిపారు.

## అంజన్న పాలకవర్గ ప్రమాణస్వీకారంలో పాల్గొన్న ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి





**ఊర్కొండ, మేజర్‌న్యూస్:** అభయుడి దీవెనలతో ప్రజల అకాంక్షలు నెరవేరి సుఖశాంతులతో పాటు పాడి పంటలు పశుసంపదలు పెరగాలని జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని ఊర్కొండ పేట అభయాంజనేయ స్వామి వారి ధర్మకర్తల మండలి సభ్యులు ప్రమాణస్వీకారం మహోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. భక్తుల కోరికలు తీర్చే ఇలవేల్పుగా ప్రసిద్ధిగాంచిన అభయాంజనేయ స్వామి వారి ఆశీస్సులు దీవెనలు నియోజకవర్గ ప్రజలపై ఉండాలని కోరారు. అదేవిధంగా పాలకమండలి సభ్యులు అవినీతి అక్రమాలకు దూరంగా ఉండి భక్తుల ప్రయోజనాల కోసం కృషి చేయాలని తెలిపారు. భక్తుల సౌకర్యార్థం ప్రభుత్వం నుండి నిధులు మంజూరు చేయించి అభివృద్ధి చేస్తానని తెలిపారు. పాలకమండలి చైర్మన్‌గా నారెడ్డి సత్యనారాయణ రెడ్డి, సభ్యులుగా వెంకటమ్మ, రజిత, బొందయ్యగౌడ్, గోపాల్ నాయక్, వెంకటయ్య, మల్లేష్ యాదవ్, రమేష్, విజేందర్, ఆంజనేయులు, బంగారయ్య, వెంకటయ్య, పత్యనాయక్, మహేష్ స్వామి ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు వెంకటయ్య గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ ద్యాప నిఖిల్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తిరుపతి రెడ్డి శ్యాంసుందర్ రెడ్డి రమేష్ నాయక్ యూత్ కాంగ్రెస్ మండల ప్రెసిడెంట్ ఆదినారాయణ కాంగ్రెస్ నాయకులు సమ్మి అశు మనోహర్ రెడ్డి ఆరిఫ్ దయాకర్ రఫీ మధు మసుమ్ దేవాదాయ ధర్మాదాయ శాఖ ఇన్స్ పెక్టర్ వీణధారి, కార్యనిర్వహణాధికారి సత్యచంద్రా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సమాజాన్ని చైతన్య పరచడంలో జర్నలిస్టు పాత్ర కీలకం

### - టీయూడబ్ల్యూజే (ఐజేయూ) తాలుకా అధ్యక్షుడు సందు యాదగిరి



**బిజినపల్లి మేజర్‌న్యూస్:** సమాజాన్ని చైతన్య పరచడంలో జర్నలిస్టు పాత్ర ఎంతో కీలకమని టీయూడబ్ల్యూజే (ఐజేయూ) తాలుకా అధ్యక్షుడు సందు యాదగిరి అన్నారు. గురువారంమండల కేంద్రంలోని ఆర్ఆర్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన నూతన మండల కమిటి ఎన్నికలో పాల్గొని మాట్లాడారు. నూతన కమిటిని ఎన్నికల పరిశీలకుడు కొండకింది మాధవరెడ్డి సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం పట్ల హర్షం వ్యక్తం చేయడంతో పాటు నూతనంగా ఎన్నికైన కమిటి సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. న్యాయమైన జర్నలిస్టుల హక్కుల సాధన కోసం ప్రజా ప్రతినిధులకు, ఉన్నతాధికారులకు వినతిపత్రాలు అందజేయడంతో పాటు డబుల్ బెడ్రూం ఇండ్లు వెంటనే కేటాయించేలా ఒత్తిడి తీసుకరావాలని కోరారు. ప్రత్యేక రాష్ట్రం సాధించుకొని పది సంవత్సరాలైన జర్నలిస్టులకు మాత్రం ఏ ప్రభుత్వం న్యాయం చేయలేదని అవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించే మొదటి విడత ఇందిరమ్మ ఇండ్లతో పాటు జర్నలిస్టులకు ప్రత్యేక కోటా ద్వారా డబుల్ బెడ్రూంలు మంజూరు చేసేలా పోరాటం చేసేందుకు జర్నలిస్టులంతా యూనియన్ లకు అతీతంగా ఏకతాటిపైకి రావాలని కోరారు. హెల్త్ కార్డులు అందకపోవడంతో చాలా మంది జర్నలిస్టు కుటుంబాలు అనారోగ్యం పాలై సరైన వైద్యం చేయించుకునే ఆర్థిక పరిస్థితి లేక తీవ్ర ఇబ్బందుల పాలవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మండల నూతన అధ్యక్షుడిగా కరిగళ్ల సుదర్శన్, ప్రధాన కార్యదర్శిగా అల్లోజీ, గౌరవ అధ్యక్షుడిగా విజయ్, ఉపాధ్యక్షులుగా నరసింహ, సట్ల సుదర్శన్, కార్యవర్గ సభ్యులుగా జహంగీర్, సురేందర్ లను ఎన్నుకున్నారు. టీయూడబ్ల్యూజే (ఐజేయూ) తాలుక కమిటి సభ్యులు దర్వేష్, సాయిలు, మస్కూరి బంగారయ్య, మిద్దె బంగారయ్యలు ఉన్నారు.

## 68వ ఎస్‌జిఎఫ్ జాతీయస్థాయి హ్యాండ్ బాల్ బాల బాలికల పోటీలకు ఏర్పాట్లు పూర్తి

### - జిల్లాకు కదిలి వస్తున్న దేశవ్యాప్తంగా క్రీడాకారులు - జిల్లాకు చేరుకున్న 25 రాష్ట్రాల క్రీడాకారులు




**మహబూబ్‌నగర్ స్పోర్ట్స్ మేజర్‌న్యూస్:** నేటి నుండి 14వ తేదీ వరకు జిల్లా కేంద్రంలోని స్టేడియం మైదానంలో 68వ జాతీయస్థాయి స్కూల్ గేమ్స్ అండ్ 17 బాల బాలికల ఛాంపియన్ షిప్ పోటీలు నిర్వహిస్తున్నారు. ఈ పోటీలకు దేశ నెలమూలల నుండి 1550 మంది క్రీడాకారులు హాజరవుతున్నట్లు మహబూబ్ నగర్ స్కూల్ గేమ్స్ నిర్వాహక కార్యదర్శి డాక్టర్ శారద పేర్కొన్నారు. ఈ టోర్నీలో 36 రాష్ట్రాల జట్లు పాల్గొంటున్నారు. 200 మంది సాంకేతిక అధికారులు హాజరతారని పేర్కొన్నారు. గురువారం సాయంత్రానికి 25 రాష్ట్రాల జట్లు జిల్లాకు చేరుకున్నారు. వివిధ రాష్ట్రాల నుండి వచ్చే క్రీడాకారులను బాలిక లకు భగీరథకాలనీలోని మూడు బాలికల మైనార్టీ గురుకుల పాఠశాలలో వసతి గ్రహాలు ఏర్పాటు చేశారు, అదేవిధంగా బాలురకు బీకేరెడ్డికాలనీలోని మైనారిటీ బాలుర గురుకులాల్లో వసతి ఏర్పాట్లు చేశారు. క్రీడాకారులకు అందరికీ స్కాట్ అండ్ గైడ్ బిల్డింగ్ లో భోజన ఏర్పాట్లు చేసినట్లు పేర్కొన్నారు. టోర్నీ ప్రారంభ కార్యక్రమానికి జాతీయస్థాయి హ్యాండ్ బాల్ పోటీల ప్రారంభ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మహబూబ్‌నగర్ జిల్లా ఎమ్మెల్యే ఎన్నెం శ్రీనివాస్ రెడ్డి, ఏపీ జితేందర్ రెడ్డి, ప్రజా ప్రతినిధులు, మహబూబ్ నగర్ విద్యాశాఖ అధికారి ప్రవీణ్ కుమార్ తదితరులు హాజరై పోటీలను ప్రారంభించాలని ఎస్ జి ఎఫ్ కార్యదర్శి తెలిపారు.

## రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్‌ను చిత్తుగా ఓడిద్దాం

### - మాగనూరు మండల బీఆర్‌ఎస్ పార్టీ అధ్యక్షులు ఎల్లారెడ్డి



**మాగనూరు మేజర్ న్యూస్ :** తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ప్రజలకు రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయలేని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని రాబోవు స్థానిక సంస్థ ఎన్నికల్లో చిత్తుగా ఓడిద్దామని మాగనూరు మండలం బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎల్లారెడ్డి అన్నారు. బుధవారం మాగనూరు తహసిల్దార్ కార్యాలయం ముందు బిఆర్ఎస్ పార్టీ నాయకులు రైతులు నల్ల బ్యాడ్జీలు ధరించి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎల్లారెడ్డి, శివరాజ్ పాటిల్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం రైతులకు ఎన్నికల్లో రైతు భరోసా సంవత్సరానికి 15 వేల రూపాయలు ఇస్తానని ఎన్నికల్లో ఇచ్చిన హామీని తుంగలో తొక్కి ఇప్పుడు 12 వేల రూపాయలు ఇస్తాననడం ఎంతవరకు సమంజసం అని వారు మండిపడ్డారు. రైతుల పక్షాన నిలబడి రైతులకు న్యాయం జరిగేంత వరకు పోరాటాలు చేస్తామని వారు తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం ప్రజలకు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఏ ఒక్కటి కూడా సరిగ్గా నెరవేర్చలేదన్నారు. రెండు లక్షల రుణమాఫీ అన్నాడే కానీ ఇప్పటివరకు 100% రైతులకు రుణమాఫీ కాలేదన్నారు. ఉద్యమాల ద్వారా సాధించిన తెలంగాణను కాంగ్రెస్ ప్రభుత్వం అప్పుల్లోకి నెట్టిందని వారు మండిపడ్డారు. అనంతరం ఇంచార్జ్ తాసిల్దార్ జిల్లా ట్రైనింగ్ కలెక్టర్ గరీమఖురులకు వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో మధుసూదన్ రెడ్డి ,మాజీ సర్పంచ్ నరసింహులు, రామకృష్ణ శివప్ప, రవి, సుల్తాన్, బసంత్ రెడ్డి, ఈశ్వర్ యాదవ్, ఉమ్మడి కృష్ణ మాగనూర్ మండల నాయకులు బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## కొమ్ముల గట్టు శ్రీ లక్ష్మి వెంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలకు హాజరుకానున్న మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి

### - ఆహ్వాన పత్రికను అందజేసిన ఆలయ కమిటీ సభ్యులు



**పెద్దమందడి మేజర్ న్యూస్ :** పెద్దమందడి మండలం జంగమయ్యపల్లి కొమ్ముల గట్టు శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు ఈనెల 14 నుంచి 19 వరకు జరుగుతాయని ఈ ఉత్సవాలకు హాజరు కావాలని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి కి మరియు రాజ్యసభ మాజీ సభ్యులు రావుల చంద్రశేఖర్ రెడ్డికి ఆలయ అర్చకులు ఆలయ కమిటీ సభ్యులు ఆహ్వానం అందించారు.. నిరంజన్ రెడ్డి బ్రహ్మోత్సవాలకు హాజరు అవుతానని చెప్పినట్లు వారు తెలిపారు ఈ కార్యక్రమంలో వాకిటి.శ్రీధర్, చిట్యాల రాము పూజారి.శ్రీనివాసులు,నరేష్ కుమార్,వార్డ్ మెంబెర్స్ యాదగిరి,రాములు యాదవ్,అబ్బా.కృష్ణయ్య, ఉందే కోటి.నాగేంద్రం తదితరులు ఉన్నారు.

## సస్య రక్షణ చర్యలతో అధిక దిగుబడి

### - పంటలను పరిశీలించిన ఏఈఓ భరత్ కుమార్



**లింగాల, మేజర్ న్యూస్:** పంటలకు సస్యరక్షణ చర్యలతోనే అధిక దిగుబడి సాధ్యమని వ్యవసాయ విస్తరణ అధికారి భరత్ కుమార్ అన్నారు. గురువారం రాయవరం గ్రామ శివారులో జిప్సం వేసుకుంటున్న వేరుశనగ పంటలను పరిశీలించి రైతులకు తగు సూచనలు చేశారు. విత్తిన 45 రోజులకు పూడలు దిగే సమయంలో జిప్సం ఎకరానికి నాలుగు బస్తాలు (200 కిలోలు) చల్లుకోవాలని అవుటాన్ మంచిగా వచ్చి అధిక దిగుబడులు వస్తాయని సూచించారు. ప్రస్తుతం వేరుశనగ పంటలో తిక్కాకు మచ్చ తెగ్గుల్లు ఉధృతి ఎక్కువ ఉన్నందున క్లోరోథలోనిల్ -400 గ్రాములు ఎకరానికి లేదా హెక్సాకానాజోల్ -300 మిల్లీ లీటర్లు ఎకరానికి 200 లీటర్ల నీటిలో కలిపి పిచికారి చేసుకోవాలని సూచించారు. క్షేత్రస్థాయిలో పంటలను పరిశీలించి రైతులకు జాగ్రత్తలను వివరిస్తున్నామని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతులు మల్లేష్,రాములమ్మ పాల్గొన్నారు.

## దంత వైద్య విద్యలో ఫీజులు తగ్గించాలి

### - అఖిల భారత డెంటల్ విద్యార్థి సంఘం వినతి



**పాలమూరు మేజర్ న్యూస్ :** దంత వైద్య విద్యలో ఫీజులు తగ్గించాలని అఖిల డెంటల్ విద్యార్థి సంఘం రాష్ట్ర ఇంచార్జి డాక్టర్ ఇర్షాద్ హుస్సేన్ డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రములో ఒకే ప్రభుత్వ దంత వైద్య కళాశాల ఉందని, మాస్టర్ డిగ్రీ లో పరిమిత సీట్లు ఉన్నాయని ఫలితంగా అధిక ఫీజులు వసూలు చేస్తూ విద్యార్థులు తల్లి దండ్రులపై భారాలు మోపుతున్నాయని అందోళన వ్యక్తం చేశారు. డెంటల్ కళాశాలలో ఫీజులు తగ్గించాల ని కోరుతూ బుధవారం ఎమ్మెల్యే యన్నం శ్రీనివాస్ రెడ్డికి వినతి పత్రం అందించారు. ప్రైవేట్ డెంటల్ కళాశాలల్లో అధిక ఫీజులు కట్టుకోలేక పేద విద్యార్థులు డెంటల్ వైద్య విద్యకు దూరం అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అధిక ఫీజులు వసూలు చేస్తున్న కళాశాలల పైన చర్యలు తీసుకొని వాటి ఆట కట్టించాలని కోరారు. గత ప్రభుత్వంలో విద్యార్థి ఫీజులు తగ్గించాలని కోర్ట్ కు వెళితే అప్పటి ప్రభుత్వం అడ్వకేట్ కోర్ట్ లో హాజరు కాకుండ ప్రైవేట్ డెంటల్ కాలేజ్ అడ్వకేట్లకు సహకరించడం వల్ల కోర్ట్ తీర్పు వారికే అనుకూలంగా వచ్చి ఫీజుల నియంత్రణ ప్రభుత్వానికి లేకుండా పోయిందని తెలిపారు. కన్వీనర్ కోటలో సీట్ వచ్చిన ప్పటికీ ఏడు లక్షలు చెల్లించాల్సి వచ్చిందని, ఆంధ్రలో మూడు లక్షలే తీసుకుంటున్నారని వివరించారు. ప్రైవేట్ డెంటల్ వైద్య విద్యా కళాశాలలో అధిక ఫీజులు తగ్గించాలని అందరు ఎమ్మెల్యే లను కలుస్తున్నామని,ప్రజా ప్రభుత్వం లోనైనా తగ్గించేలా చూడాలని కోరారు. ఎమ్మెల్యే యన్నం శ్రీనివాస్ రెడ్డి సానుకూలంగా స్పందించారు.

## వనపర్తి జిల్లా బిజెపి మండల లా అధ్యక్షులు జిల్లా కౌన్సిల్ మెంబర్ల ఎంపిక

### - జిల్లా బిజెపి ఎన్నికల రిటర్నింగ్ అధికారి చదువు రాజేందర్ రెడ్డి

**వనపర్తి టౌన్ మేజర్న్యూస్:** భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు,కేంద్ర మంత్రివర్యులు జి. కిషన్ రెడ్డి ఆదేశానుసారం తెలంగాణ సంఘటన పర్వ్ లో భాగంగా వనపర్తి జిల్లా లోని ఏడు మండలాలకు నూతన మండల అధ్యక్షులు మరియు ఏడు మండలాల జిల్లా కౌన్సిల్ మెంబర్లను భారతీయ జనతా పార్టీ రాజ్యాంగ నియమావళి ప్రకారం ఎన్నిక చేసినట్లు బిజెపి రాష్ట్ర నాయకులు సంస్థాగత ఎన్నికల వనపర్తి జిల్లా రిటర్నింగ్ అధికారి చదువు రాజేందర్ రెడ్డి మరియు సహ రిటర్నింగ్ అధికారి అక్కల రామన్ గౌడు లు ప్రకటించడం జరిగింది. మండల అధ్యక్షులు 1.వనపర్తి రూరల్. సంద వెంకటేష్ బి సి ముదిరాజ్, 2.పెబ్బేరు మున్సిపాలిటీ కావలి క్రాంతి. బీసీ వాల్మీకి, 3.పెబ్బేరు రూరల్ - ఏ.నాగరాజు బి సి యాదవ్, 4. శ్రీరంగాపురం - ఎన్.విష్ణువర్షన్, బి సి వాల్మీకి, 5.పెద్దమందడి -ముప్పూరి చెన్నయ్య ఎస్సీ మాదిగ, 6.గోపాల్పేట-పి.తిరుపతిరెడ్డి ఓసి రెడ్డి, 7.ఖిల్లా గణపురం -ఏ.బుచ్చిబాబు గౌడ్ బిసి గౌడ్ జిల్లా కౌన్సిల్ మెంబర్లు : వనపర్తి రూరల్ - పి. బాలరాజు బి సి ముదిరాజ్, పెబ్బేరు మున్సిపాలిటీ - ఎస్ రంగస్వామి గౌడ్. బిసి గౌడ్, పెబ్బేరు రూరల్ -ఎన్. నారాయణ. బిసి వాల్మీకి, శ్రీరంగాపురం- జి.వెంకటస్వామి, బీసీ ముదిరాజ్, పెద్దమందడి- రామ్ నరేష్ యాదవ్ బీసీ యాదవ్, గోపాల్ పేట- మల్లికార్జున శర్మ, ఓసి బ్రాహ్మణ, ఖిల్లా గణపురం డి సత్యనారాయణ బీసీ వడ్డెర, జిల్లా సంస్థాగత ఎన్నికల రిటర్నింగ్ అధికారి చదువు రాజేందర్రెడ్డి మాట్లాడుతూ పార్టీ ఆదేశానుసారం పార్టీ విస్తరణ లక్ష్యంగా అహర్నిశలు శ్రమిస్తూ క్రియాశీల సభ్యత్వం కలిగిన నాయకులను పార్టీ ఎన్నికల నియమావళి ప్రకారం ఎన్నిక చేయడం జరిగిందని నూతన మండల అధ్యక్షులు మరియు జిల్లా కౌన్సిల్ మెంబర్లు క్షేత్రస్థాయిలో బీజేపీ బలపడే విధంగా కృషి చేయాలని రాబోయే స్థానిక ఎన్నికల్లో బిజెపి జెండా ఎగురవేయాలని పిలుపునిచ్చారు.

## మహాతపస్వి శ్రీశ్రీ సద్గురు క్షీరలింగేశ్వర స్వామి వజ్ర మహోత్సవం

- శ్రీశ్రీ డాక్టర్ వృషభలింగేశ్వర శివయోగులు, బంధనాళ వారి దివ్య సాన్నిధ్యంలో
- జనవరి 13వ తేదీ సోమవారం నుండి 19వ తేదీ ఆదివారం వరకు అంగరంగ వైభవంగా జాతర మహోత్సవాలు
- 14 మంగళవారం సాయంత్రం 5 గంటల 30 నిమిషాలకు మహారథోత్సవం
- శ్రీశ్రీ డాక్టర్ వృషభలింగేశ్వర మహాస్వాములకు తూల భారం జరుగును









**కృష్ణ మేజర్ న్యూస్ :** నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గం కృష్ణ మండలంలో పవిత్రమైన కృష్ణానది తీరాన శ్రీశ్రీశ్రీ సద్గురు క్షీరలింగేశ్వరస్వామి కొలువు తీరడం కృష్ణ గ్రామ ప్రజలు చేసుకున్న పుణ్యఫలం. ప్రతి సంవత్సరం సంక్రాంతి పర్వదినం అంగరంగ వైభవంగా బ్రహ్మోత్సవాలు జరుగుతాయి. శ్రీశ్రీ క్షీరలింగేశ్వరస్వామి చరిత్ర భారత చరిత్రలో పన్నెండవ (12) శతమానం మహాత్ముల కాలంగా ఈ దేవాలయం ఖ్యాతి పొందినది. ఇలపై కాలానుగుణంగా భగవంతుని ప్రతినిధులుగా మహాత్ములు, సాధువులు, యోగి పుంగవులు జయించి వారు జ్ఞానాన్ని అశేష జనానికి బోధించి వాళ్ళను సన్మార్గంలో పెడుతూ భూభాగంపై ఆధ్యాత్మికంగా సమాతుల్యాన్ని కాపాడారు. ఇదే వరుసలోని మహాత్ములల్లో కర్ణాటక రాష్ట్రంలోని బంధనాళ పరమపూజ్య సద్గురు శ్రీ శంకరలింగ శివయోగి మహాస్వాములు, లచ్చన్న శ్రీ సిద్ధలింగ మహాస్వాములు ముఖ్యమైనవారు. శ్రీశ్రీ సిద్ధలింగ మహాస్వాముల వారి శిష్య మార్గంలో మహోన్నత వ్యక్తిత్వం, మహాతపస్వి కృష్ణ గ్రామం శ్రీశ్రీశ్రీ సద్గురు క్షీరలింగేశ్వరమహాస్వాముల వారు. కలియుగంలో కళ్యాణ పూరం మహత్ములకు నిలయం. బీజాపూర్ జిల్లా హందిగానూర్ గ్రామంలో అంబిగర చౌడయ్య అనే మహాత్ముని కుటుంబం ఉన్నది. వారి వంశంలోని సద్భక్తులైన గిజిగేశ నీలమ్మ అను దంపతులకు (సిద్దిరాముడు పూర్తి పేరు), శ్రీ శ్రీ సద్గురు క్షీరలింగేశ్వరమహాస్వాముల వారు క్రీస్తు శకం 1890 సంవత్సరం శ్రావణ మాసంలో శుక్ల పక్షం సోమవారం నాడు జన్మించారు. శ్రీ సిద్ధలింగ మహాస్వాముల వారి ఆదేశానుసారం కప్పత్తగుడ్డ అనే ప్రాంతంలో 12 సంవత్సరాల పాటు అన్నపానీయాలు తినకుండా గోర తపస్సు చేశాడు. సిద్దిరాముని భక్తికి మెచ్చిన గురువు ప్రత్యక్షమై అదే వనంలో మేతకు వచ్చిన గోమాత పాలను సిద్దిరామునితో త్రాగించి తపస్సును ఆ గురువు విరమింప చేశారు. గోమాత పాలను గురువు ద్వారా పొందిన సిద్దిరాముడు క్షీరలింగమహాస్వామిగా (క్షీర అనగా పాలు), అనాటి నుండి నేటి వరకు శ్రీ సద్గురు క్షీరలింగేశ్వర స్వామిగా వెలుగొందుతున్నాడు. అనంతరం ఆఖరి గడియాల్లో శ్రీ శ్రీ క్షీరలింగేశ్వర స్వాములవారు తెలంగాణ రాష్ట్రం ఉమ్మడి మహబూబ్నగర్ (నారాయణపేట) జిల్లా మక్తల్ నియోజకవర్గంలోని కృష్ణ మండల కేంద్రంలోని కృష్ణానది తీరాన కృష్ణ గ్రామానికి విచ్చేసి పుణ్య కార్యాలు నిర్వహించారు. తన గురువు శ్రీ సిద్ధలింగమహాస్వాముల వారి నామకరణంతో కృష్ణ గ్రామంలో 1948 సంవత్సరం జనవరి 14వ తేది మకర సంక్రాంతి పర్వదినాన (జాతర) బ్రహ్మోత్సవాలను ప్రారంభించారు. శ్రీశ్రీ సద్గురు క్షీరలింగేశ్వర స్వాములవారు 1950 సంవత్సరం జనవరి 19 న భగవంతునిల్లో లీనమైనారు. స్వామి వారి పార్థీవ దేహాన్ని కృష్ణ గ్రామంలో అశేష భక్తజన సమక్షంలో అంత్యక్రియల జరిగాయి. స్వామి వారి తమ సంచారంలో భక్తులు ఇచ్చిన కానుకలను సకల ఆస్తిని కూడా తన గురువు పీఠమైనా బంధనాళ శ్రీ శ్రీ సంగన బసవన శివయోగి స్వాములవారికి అర్పించారు. ఆనాటి నుండి ఈనాటి వరకు బంధనాళ డాక్టర్ శ్రీశ్రీ వృషభలింగేశ్వర శివయోగి మహాస్వాముల వారు కృష్ణ గ్రామాన్ని పుణ్య క్షేత్రంగా (మహతపస్వి శ్రీ సద్గురు క్షీరలింగేశ్వర సంస్థాన కుమారి మఠం) సర్వాంగ సుందరంగా, సుక్షేత్రాని తీర్చిదిద్దారు.

**శ్రీ సద్గురు క్షీరలింగేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు..** 2025 జనవరి 13 వ తేదీ సోమవారం ఉదయం శ్రీ క్షీరలింగేశ్వర స్వామి, మూర్తి మహపూజ, అలంకార కార్యక్రమాలతో పాటు సాయంత్రం హిందుపూర్ గ్రామ వాస్తవ్యులైన కీ"శే" మహదేవమ్మ గౌడుసాని జోజే కీ"శే" అయ్యన్న గౌడ పోలీస్ పాటిల్ ఇంటి నుంచి కృష్ణ కామరి మాతానికి సకల వాయిద్య వైభవములతో ఊరేగింపుగా పల్లకి సేవ, రాత్రి ఉఛ్ఛాయ (ప్రభోత్సవం), మహోత్సవం నిర్వహిస్తున్నట్లు కమిటీ సభ్యులు,ఆలయ పూజారి తెలిపారు. 14వ తేది మంగళవారం మకర సంక్రాంతి పర్వదినం ఉదయం పల్లకి సేవ ఊరేగింపుతో స్వామివారికి కృష్ణానదిలో గంగాస్నానము, శ్రీ వే,మూ ఈశ్వరయ్య స్వాములు, క్షీరలింగేశ్వర స్వామి పూజ,రుద్రాభిషేకం ,ప్రత్యేక పూజలు, మధ్యాహ్నం మహాగణారాధన సాయంత్రం 4 గంటలకు పురవంతిక సేవ చిత్రదుర్గ వారి డోళ్ళు మరియు విశేషమైన చండిమేళ వాయిద్యముల నాదంతో సాయంత్రం 5 గంటల 30 నిమిషాలకు మహారథోత్సవం, (వజ్రం మహోత్సవం) నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. శ్రీ శ్రీ పంచమ సిద్ధలింగమహా స్వాములు పశిమాద్రి విరక్త మఠం నేరడగం, శ్రీ శ్రీ గురుమూర్తి శివచార్య మహాస్వాముల సంస్థాన హిరేమఠం కడేచూర్, శ్రీ శాంతలింగ మహాస్వామి (మాజీ ఎంపీ సోల్లాపూర్) శ్రీశ్రీ డాక్టర్ క్షీరలింగ మహాస్వాములు చేగుంట, సాన్నిధ్యంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆనంతరం ముఖ్య అతిథులుగా డీకే అరుణమ్మ ఎంపీ మహబూబ్నగర్, డాక్టర్ వాకిటి శ్రీహరి ఎమ్మెల్యే మక్తల్ , చిట్టెం రామ్మోహన్ రెడ్డి మాజీ ఎమ్మెల్యే మక్తల్ విచ్చేయనున్నరని పేర్కొన్నారు. 15 వ తేదీ బుధవారం మధ్యాహ్నం 3 గంటలకు సందెపురాలు (చెతిరాయి పోటీలు),ఇసుక సంచి ఎత్తు పోటీలు నిర్వహించి గెలుపొందిన సభ్యులకు బహుమతులు అందజేస్తారు. జనవరి 13 వ తేదీ సోమవారం నుండి 18 వ తేది శనివారం వరకు ప్రతి రోజు సాయంత్రం 7గంటల నుంచి రాత్రి 9గంటల వరకు ప్రవచనాలు, ఉపన్యాసాలు నిర్వహిస్తారు. 19వ తేదీ ఆదివారం శ్రీశ్రీ సద్గురు క్షీరలింగేశ్వర స్వామి 75 వ పుణ్యతిథి , వజ్రం మహోత్సవం కార్యక్రమాలు, ఉదయం రుద్రాభిషేకం, మూర్తి పూజ, మధ్యాహ్నం మహగణారధానా మరియు సాయంత్రం సప్తరోహణము, అఖండ భజన ,సంకీర్తనలతో పలు కార్యక్రమాలు ముగింపు , సాయంత్రం 4 గంటలకు గజారోహణ మహోత్సవంలో శ్రీ క్షీరలింగేశ్వరస్వామి వెండి మూర్తిని వైభవంగా ఊరేగింపు నిర్వహిస్తున్నట్లు ఆలయ పూజారి, కమిటీ సభ్యులు పేర్కొన్నారు. ఈ జాతర మహోత్సవానికి ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, మహారాష్ట్ర, తెలంగాణ రాష్ట్రాల నుండి మరియు చుట్టు పక్కల ఆయా గ్రామాలు, పట్టణాలప్రాంతాల నుండి అధిక సంఖ్యలో భక్తులు తరలివస్తుంటారు. ఆనంతరం పవిత్రమైన కృష్ణా నదిలో పున్య స్నానాలు ఆచారించి శ్రీ సద్గురు క్షీరలింగేశ్వర స్వామికి మొక్కులు చెల్లించుకుని, స్వామిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించి స్వామి వారి కృపకు పాత్రులు కాగలరన్నారు. జాతర మహోత్సవానికి విచ్చేసే భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించినట్లుగా తెలిపారు. మార్గ సూచిక శ్రీ శ్రీ సద్గురు క్షీరలింగేశ్వర స్వామి దేవాలయనికి (కృష్ణ)కు హైదరాబాద్ నుండి కృష్ణ రైల్వేస్టేషన్ కు నేరుగా రైలు మార్గం ద్వారా, మరియు హైదరాబాద్ నుండి రాయచూర్ మార్గం 167 జాతీయ రహదారి బస్సు సౌకర్యం ద్వారా మహబూబ్నగర్, మక్తల్, టైరోడ్ చౌరస్తా వరకు అక్కడి నుండి ఆటోల ద్వారా (5 కిలోమీటర్ల దూరం) హిందూపూర్ మీదుగా ప్రయాణించి కృష్ణ కు చేరుకోవచ్చును. అలాగే కర్ణాటక, యాద్గిరి ,రాయచూర్ నుండి రోడ్డు, ( బస్సు, రైల్వే )మార్గాలు ద్వారా కూడా ఈ మఠ సుక్షేత్రానికి చేరుకోవచ్చును.

## ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న స్నేహ కోళ్ల ఫారంను మూసివేయాలి

### - బిసి పొలిటికల్ జెఏసి చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న స్నేహ చికెన్ ఫామ్ ను వెంటనే మూసివేయాలని బీసీ పొలిటికల్ జెఏసి రాష్ట్ర చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ డిమాండ్ చేశారు. గురువారం కంచిరావుపల్లి ప్రజల విజ్ఞప్తి మేరకు ఆ గ్రామ సమీపంలో ఉన్న స్నేహ చికెన్ ఫామ్ ను బీసీ పొలిటికల్ జేఏసీ నాయకులతో కలిసి సందర్శించడానికి వెళ్లారు. స్నేహ కోళ్ల ఫారం సిబ్బంది బీసీ సంఘం నాయకులను లోనికి అనుమతి ఇవ్వకపోవడంతో అక్కడనే యుగంధర్ గౌడ్ విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాచాల మాట్లాడుతూ కోళ్ల ఫారం నుండి వస్తున్న దుర్వాసనను ప్రజలు భరించలేక పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వయస్సు పైపడ్డ వారికి ఊపిరి ఆడక వనపర్తి కెళ్ళి చికిత్సలు పొందినట్లు గ్రామస్తులు చెబుతున్నారని తెలిపారు. కోళ్ల ఫారంలో ఏం జరుగుతుందో చూడడానికి వెళ్దామంటే సిబ్బంది అనుమతి ఇవ్వడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఓ పక్క చికెన్ దుర్వాసనతో ప్రజలకు రోగాలు వస్తుంటే మరోపక్క నాయకులు మద్దతు ఇవ్వడం ఏంటని ప్రశ్నించారు. ప్రజలకు క్యాన్సర్ వ్యాదులతో పాటు, భూములు పంటలు పండని స్థితికి చేరాయి అన్నారు. శ్వాస ఆడక కొందరు వృద్ధులు చనిపోయిన సంఘటనలు ఉన్నాయని, భూములు కొనుగోలు చేసినప్పుడు పక్క రైతులకు గ్రామ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసుకుంటామని మాయమాటలు చెప్పి నేడు పట్టించుకోవడం లేదన్నారు. గ్రామస్తులు చెప్పుతున్నది ఎంతవరకు నిజమా అని తెలుసుకోవడానికి లోపలికి వెళ్దామంటే సిబ్బంది అనుమతి ఇవ్వదన్నారు. దీన్ని బట్టి చూస్తే చికెన్ పేరుతో స్మగ్లింగ్ కు పాల్పడుతున్నట్లు ఉన్న ఆరోపణలు నిజమేనని అర్థమయితుందన్నారు. ప్రజలను దృష్టిలో పెట్టుకొని ఎమ్మెల్యే మేఘారెడ్డి స్నేహ చికెన్ ఫామ్ మూసివేయుటకు అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఎమ్మెల్యే, జిల్లా ఉన్నతాధికారులు చర్యలకు వెనకాడితే ప్రజలతో కలిసి కోళ్ల ఫారం మూసివేసే వరకు ఆందోళనలు నిర్వహిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బిసి పొలిటికల్ జేఏసీ జిల్లా అధ్యక్షుడు వనం తిరుపతయ్య యాదవ్, నాయకులు వివి గౌడ్, అంజి సాగర్, గుర్రం రాఘవేందర్ గౌడ్, మహేందర్ నాయుడు,దేవర శివ, జితేందర్, గ్రామస్తులు ఎల్లారెడ్డి, విజయ్, గంధం సాయిప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## అంకీళ్ల లోఓవోల్టేజ్ సమస్య లేకుండా చేసిన ఎమ్మెల్యే



**కోయిల్‌కొండ మేజర్‌న్యూస్:** నారాయణపేట ఎమ్మెల్యే పర్ణిక రెడ్డి మండలంలో ఉన్న అంకిల్ల గ్రామపంచాయతీకి అడిగిన వెంటనే విద్యుత్ ట్రాన్స్ఫారం మంజూరు చేసి లో వోల్టేజ్ సమస్య లేకుండా చేయడం జరిగిందని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సంపత్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తుందని ఆయన తెలియజేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రతి నిరుపేదకు అందుతున్నాయని ఆయన తెలియజేశారు. అడిగిన వెంటనే నో వోల్టేజ్ సమస్య లేకుండా హై వోల్టేజ్ కోసం విద్యుత్ ట్రాన్స్ఫారం మంజూరు చేసినందుకు ఎమ్మెల్యే పర్ణిక రెడ్డికి , నారాయణపేట కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కుంభం శివకుమార్ రెడ్డికి ధన్యవాదాలు తెలుపుతున్నాను అని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో, కత ల్, సాయిబన్న గౌడ్, పెంటయ్య, సురేందర్ ,చెన్నయ్య, రాఘవేందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేల ఇళ్ల ముందు అశాల నిరసనలను విజయవంతం చేయాలి..!!



**నారాయణపేట మేజర్ న్యూస్:** ఆశాలకు కనీస వేతనం 18 వేలు ఇవ్వాలని కోరుతు రాష్ట్రవ్యాప్తంగా 119 మంది ఎమ్మెల్యేల ఇళ్ళ ముందు ఆశాలు నిరసన తెలియజేయునన్నారని అందులో భాగంగా నారాయణపేట జిల్లాలోని నారాయణపేట నియోజకవర్గం కేంద్రం , మక్తల్ నియోజకవర్గ కేంద్రాల్లోని ఎమ్మెల్యేల ఇళ్ళ ముందు నిరసన వ్యక్తం చేసి వినతి పత్రం అందజేయ నున్నామని సిఐటియు జిల్లా అధ్యక్షులు వెంకట్రామిరెడ్డి జిల్లా కార్యదర్శి బాల్ రాం తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని ఆయా నియోజకవర్గ పరిధిలోని ఆశలందరూ పాల్గొననున్నారని గురువారం రోజు జిల్లా వైద్యాధికారి కార్యాలయంలో డాక్టర్ శైలజ గారికి వినతిపత్రం అందజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతు ఫిబ్రవరిలో జరిగే బడ్జెట్ సమావేశాల్లోనే ఆశలకు కనీస వేతనం 18 వేలు ఇస్తామని జి ఓ విడుదల చేయాలని ,పీఎఫ్ ఈఎస్ఐ వంటి చట్టబద్ధమైన సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు . ఆయన నియోజకవర్గ కేంద్రాల్లో క్యాంప్ ఆఫీస్ ల ముందు జరిగే నిరసన కార్యక్రమాల్లో ఆశాలందరూ అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## ఎస్సీ వర్గీకరణ సాధించే దిశగా లక్ష డప్పులు వెయ్యి గొంతుల మహాప్రదర్శన



**లింగాల, మేజర్‌న్యూస్:** ఫిబ్రవరి 7న లక్ష డప్పులతో హైదరాబాద్‌కు వెళ్లి ఎస్సీవర్గీకరణ వ్యతిరేకులకు డప్పులతో దీటైన సమాదానం ఇవ్వడానికి మాదిగ దండోరా కళాకారుల సమాయత్తం కావాలని డప్పు కళాకారుల మండల గౌరవ అధ్యక్షులు ఎమ్మార్పీఎస్ నాయకులు మొలక బంగారయ్య అన్నారు. గురువారం మానాజీపేట, వల్లభాపూర్, రాంపూర్ గ్రామాలతో కూడిన డప్పు కళాకారుల కమిటీ అధ్యక్షులుగా చిన్న బాలస్వామి, ఉపాధ్యక్షులుగా గోరెట్ల మల్లయ్య, ప్రధాన కార్యదర్శిగా రామచంద్రయ్య లతో పాటు 17కార్యవర్గ సభ్యులతో నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ సాధించే దిశగా,తుది ఘట్టంగా ఎమ్మార్పియస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ చేపట్టిన లక్ష డప్పులు వెయ్యి మంది కళాకారుల గొంతుకలతో దండోరా మహాప్రదర్శన కళాకారులు కవాతు,సభ ఫిబ్రవరి 7 న హైదరాబాద్ లో చేపట్టారని తెలిపారు. గ్రామాల్లో వందల డప్పులతో మొదలయ్యి తుది నాటికి లక్ష డప్పులతో హైదరాబాద్ చేరుకుని గ్రామాల్లో మహా ప్రదర్శన సన్నాహక సమావేశాలు నిర్వహించి డప్పు కళాకారుల కమిటీలను ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. వర్గీకరణను చేపట్టాలని మందకృష్ణ మాదిగ పిలుపుమేరకు చేపట్టిన కవాతుకు మద్దతుగా మాదిగలంతా సహకరించాలని పిలుపునిచ్చారు. లక్ష డప్పులు గొంతులతో భారీ ప్రదర్శనను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో డప్పు కళాకారుల జిల్లా ఉపాధ్యక్షులు భీముడు, మండల అధ్యక్షుడు సత్యం తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఉద్యోగులు వారధిగా ఉండాలి.



**నారాయణపేట జిల్లా మేజర్ న్యూస్ :** ప్రభుత్వ ఉద్యోగులు ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా ఉండి పనిచేయాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. గురువారం తెలంగాణ రెవె న్యూ సర్వీస్ అసోసియేషన్ నారాయణపేట ఆధ్వర్యంలో 2025 కు సంబంధించిన నూతన క్యాలెండర్ను జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్,ఆర్. డి. ఓ.రాంచందర్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. కొత్త సంవత్సరంలో ప్రతి ఉద్యోగి సంతోషంగా పని చేయాలనిఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టిజిఆర్ఎస్ ఏ అధ్యక్షుడు చింత రవి కార్య దర్శులు ఎం.శ్రీకాంత్ సభ్య లు తదితరులు పాల్గొన్నారు.

# కోస్గి మండల బీజేపీ అధ్యక్షుడుగా పాలెం ప్రశాంత్





**కోస్గి మేజర్ న్యూస్:** కోస్గి మండల బీజేపీ అధ్యక్షుడు గా పట్టణానికి చెందిన పాలెం ప్రశాంత్ కుమార్ ను ఎన్నుకునట్లు బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ కోటకొండ రాము తెలిపారు.గురువారం నారాయణ పేట్ జిల్లా కార్యాలయం లో జరిగిన బీజేపీ ముఖ్య నాయకుల సమావేశంలో బీజేపీ అధ్యక్షులుగా పాలెం ప్రశాంత్ కుమార్ ను జిల్లా పార్టీ అధ్యక్షులు పగుడాకుల శ్రీనివాస్ ప్రకటించారు. ఈ కార్యక్రమనికి ముఖ్య అతిధిగా జిల్లా అధికారిగా మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్ర రెడ్డి ఆధ్వర్యంలో మండల బీజేపీ అధ్యక్షుడిని ప్రకటించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీని గ్రామ స్థాయి నుంచి బలోపేతం చేస్తూ రానున్న స్థానిక సంస్థలు ఎన్నికలలో సత్తా చాటాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. తెలంగాణలో బీజేపీ ప్రధాన ప్రతిపక్షంగా ఎదిగి రాష్ట్రంలో అధికారంలో రావడం తథ్యమని అన్నారు.అనంతరం నూతన మండల అధ్యక్షుడు ప్రశాంత్ మాట్లాడుతూ బీజేపీ మండల బాధ్యులుగా నాకు సహకరించిన బీజేపీ నాయకులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.మండలంలో పార్టీని బలోపేతం చేసేందుకు కృషి చేస్తానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు మదన్, అసెంబ్లీ కో కన్వీనర్ కోటకొండ రాము, మాజీ అధ్యక్షులు సీబీ వెంకటేష్, బీడీలా శ్రీకాంత్, బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి బద్రి తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ జాగ్రత్త దివస్ సందర్భంగా పంచాయతీ పాఠశాలలో అవగాహన సదస్సు



**మహబూబ్ నగర్ క్రైమ్ మేజర్ న్యూస్:** సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ డి.జానకి ఆదేశాల మేరకు షీ టీమ్, భరోసా టీమ్ సభ్యులతో ఈరోజు గురువారం స్థానిక పంచవటి హైస్కూల్, క్రిస్టియన్ పల్లి, లో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డి.ఎస్.పి వెంకటేశ్వర్లు హాజరై విద్యార్థులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ షీ టీమ్ అంటే ఏమిటి అది ఎలా పని చేస్తుంది, అది వారికి ఎలా ఉపయోగపడుతుంది ఈవ్ టీజింగ్ సోషల్ మీడియా వేధింపులను పెంచడం, మహిళల అక్రమ రవాణా, బాలల దుర్వినియోగం, బాల్య వివాహాలు, బాల కార్మికులు, చైల్డ్ లైన్ 1098, బోండెడ్ లేబర్ పోక్సో చట్టం పని వేధింపులు, మంచి టచ్ చెడు టచ్, యాంటీ-ర్యాగింగ్, సెల్ఫ్ డిఫెన్స్, సైబర్ క్రైమ్ షీటీమ్ ఎల్లప్పుడూ సమస్యల్లో సహాయం చేస్తుంది, ఎక్కడైనా సమస్యలు ఉంటే అత్యవసరంగా సంప్రదించండి 100 డైల్ , షీటీమ్ నంబర్ 8712659365 మరియు %ఙ=% కోడ్ ఇది షీటీమ్ %�
డ% రోడ్డు భద్రతను చేరుకోవడానికి కొత్త మార్గం. భరోసా సెంటర్ అనేది తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిన ప్రత్యేక సేవా కేంద్రం, ఇది మహిళలు, పిల్లలు, మరియు కుటుంబ హింస బాధితుల కోసం మద్దతు మరియు న్యాయం పొందడానికి సహాయపడుతుంది. భరోసా సెంటర్ వివిధ విభాగాలతో పనిచేస్తూ, బాధితులకు ఒకే చోట అన్ని సేవలను అందించేందుకు ఉపయోగపడుతుందిబాధితుల సమస్యలకు న్యాయ పరమైన పరిష్కారం కోసం లీగల్ కౌన్సిలింగ్ అందిస్తారు. డాక్టర్ల ద్వారా వైద్య పరీక్షలు, అవసరమైన చికిత్స అందిస్తారు. మానసిక ఒత్తిడిని తగ్గించేందుకు కౌన్సెలింగ్ సేవలు అందిస్తారు. బాధితులు ఫిర్యాదు చేసేందుకు, విచారణను వేగవంతం చేయేందుకు ప్రత్యేక పోలీసు విభాగం ఉంటుంది. (భరోసా 8712659280)అవసరమైన బాధితులకు తాత్కాలిక ఆశ్రయం అందిస్తారు. మొత్తం 1500 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రూరల్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ గాంధీ నాయక్ , భరోసా ఇన్చార్జి డబ్ల్యూ ఎస్ ఐ సుజాత, షీ టీం సభ్యులు వనజ రెడ్డి రఘు,పాఠశాల ప్రిన్సిపల్ ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## ఆశా కార్యకర్తలకు18 వేల రూపాయల ఫిక్స్ వేతనంచెల్లించాలి



**తెలకపల్లి మేజర్ న్యూస్ :** ఆశా కార్యకర్తలకు నెలకు 18 వేల రూపాయల ఫిక్స్ వేతనం చెల్లించాలని నాగర్ కర్నూల్ జిల్లా సిఐటియు జిల్లా కార్యదర్శి ఆర్ శ్రీనివాసులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం ఆశాలు తమ సమస్యల పరిష్కారం కోసం శుక్రవారం ఎమ్మెల్యేల ఇండ్ల ముట్టడికి వెళు ్ళటకు ముందస్తుగా మండల కేంద్రంలోని పి హెచ్ సి లో సిఐటియు నాయకులు, ఆశ కార్యకర్తలు మండల మెడికల్ ఆఫీసర్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల ముందు కాంగ్రెస్ నాయకులు ఆశాల సమ్మె శిబిరాల దగ్గరకు వెళ్లి ఇప్పుడు ఇస్తున్న దానికంటే మా ప్రభుత్వం అధికారుల్లోకి వస్తే మూడింతలు రెట్టింపు చేసి ఇస్తామని హామీ ఇచ్చి ఇప్పటికీ అమలు చేయకపోవడంతో అనేక దఫాలుగా ఆశా వర్కర్లు ఆందోళనలను నిర్వహించారని అయినా ప్రభుత్వం నుంచి ఎలాంటి స్పందన లేకపోవడంతో శుక్రవారం రాష్ట్రవ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేల ఇండ్ల ముట్టడి కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. అలాగే జనవరి 21న అన్ని జిల్లా కేంద్రాలలో జిల్లా కలెక్టర్ కార్యాలయానికి పది కిలోమీటర్ల పాదయాత్ర నిర్వహించనున్నట్లు వారు తెలిపారు. బడ్జెట్ సమావేశాల ముందు అన్ని జిల్లా కేంద్రాలలో రిలే నిరాహార దీక్షలు నిర్వహిస్తామని తెలిపారు. ఎమ్మెల్యే ఇండ్ల ముందు నిర్వహించే ఆశల ముట్టడి కార్యక్రమాన్ని అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఆశా కార్యకర్తల మండల నాయకురాలు భారతి, పుష్ప, చంద్రకళ, మాధవి తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వానికి ప్రజలకు వారధి పత్రికలు



**కృష్ణ మేజర్ న్యూస్ :** ప్రభుత్వానికి ప్రజలకు వారధిలా సూర్య నేటి దినపత్రిక పనిచేస్తుందని ఎస్సై నవీద్, తహశీల్దార్ దయాకర్ రెడ్డి, మాజీ జడ్పీటీసీ తనయుడు శివరాజ్ పాటిల్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ ఆవరణలో సూర్య నేటి దినపత్రిక నూతన సంవత్సర 2025 క్యాలెండర్ ను మండల ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి,రిపోర్టర్ కె.నర్సిములు అధ్వర్యంలో మండల ఎస్సై నవీద్, తహశీల్దార్ దయాకర్ రెడ్డి, మాజీ జడ్పీటీసీ తనయుడు, శివరాజ్ పాటిల్, మండల వివిధ రాజకీయ పార్టీల ముఖ్య నాయకుల చేతుల మీదుగా సూర్య క్యాలెండర్ ను ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజంలో అవినీతిని వెలికి తీయడంలో పత్రికలు చాలా కీలకమైనవని అన్నారు. ప్రజా సమస్యలపై నిక్కచ్చిగా ప్రభుత్వనికి,సామాన్య ప్రజలకు ఓ వారధిలా నిజాలను నిర్భయంగా మెరుగైన వార్తలు ప్రచురించి ప్రజల మన్ననలను పొందుతుందన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి సూర్య పత్రిక కృషి చేస్తుందన్ని అభినందించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన అనేక సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు చేరువేయడంలో పత్రికలు ముఖ్య పాత్ర వహిస్తున్నయని అన్నారు. దినదినాభివృద్ధిగా ఎదుగుతూ సూర్య నేటి దినపత్రిక ప్రజల కోసం నాణ్యమైన సూర్యక్షరం వార్తలతో ప్రజలను మేలుకొల్పి చైతన్య వంతులుగా తీర్చిదిద్దడంలో సాటి లేరని పేర్కొన్నారు. ఆనంతరం ఆంగ్ల నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల తహశీల్దార్ దయాకర్ రెడ్డి, ఎస్సై నవీద్,మాజీ జడ్పీటీసీ తనయుడు, బిఆర్ఎస్ సీనియార్ నాయకులు శివరాజ్ పాటిల్, టీయూడబ్ల్యూజే ఐజేయు జిల్లా ఉపాధ్యక్షులు,సీనియర్ పాత్రికేయులు గురుప్రసాద్, మాజీ జిల్లా సర్పంచ్ల సంఘం ఉపాధ్యక్షులు,మాజీ సర్పంచ్ వై.శివప్ప, మండల ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి,సూర్య రిపోర్టర్ నర్సిములు,మాజీ సర్పంచ్ రాధమహదేవ్, ఎఎస్ఐ సురేందర్,బీజేపీ మండల అధ్యక్షులు శ్రీనివాసులు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు పల్లె సురేష్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు షేక్ సర్ఫరాజ్, నాయకులు బసన్న గౌడ,భీమ్, హన్మంతు, కృష్ణ, రెడ్డి,రిపోర్టర్ సురేష్,మండల వివిధ రాజకీయ పార్టీల ముఖ్య నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## సమాజంలో పత్రికల పాత్ర చాలా కీలకమైనది

**- సూర్య నేటి దినపత్రిక క్యాలెండర్ ను ఆవిష్కరించిన శ్రీపంచమ సిద్ధలింగ మాహాస్వాములవారు**



**మాగనూరు మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని నేరడగం గ్రామంలో పశ్చిమాద్రి సంస్థాన విరక్త మఠంలో నూతన సంవత్సర 2025 సూర్య నేటి దినపత్రిక క్యాలెండర్ ను శ్రీ పంచమ సిద్దలింగ మహా స్వాములవారు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... సమాజంలో పత్రికల పాత్ర చాలా కీలకమైనదని సూర్య నేటి దినపత్రిక విలువలతో కూడిన వార్తలతో సమాజానికి దిశా నిర్దేశం చేస్తుందన్నారు. సమాజంలో పత్రికల పాత్ర కీలకమైనదని, వీటికి స్వేచ్ఛ ముఖ్యమన్నారు. పత్రికలో పనిచేసే జర్నలిస్టులకు పత్రికలకు కూడా స్వేచ్ఛ ఉండాలన్నారు. ఎవరికి భయపడకుండా నిర్భయంగా నిస్సాంకోచంగా వార్తలు రాసి నిజ నిజాలను నిగ్గు తేల్చాల్సిన అవసరం పాతికేయులపై ఉందన్నారు. ప్రభుత్వం, ప్రజలకు మధ్య వారధిగా పత్రికలను ప్రభుత్వం ప్రవేశపెట్టే సంక్షేమ అభివృద్ధి పథకాలు ప్రజలకు చేరవేయడంలో పత్రికల పాత్ర కీలకమని పంచమసిద్ద లింగ స్వాములవారు అన్నారు. ఈ కార్యక్రమంలో మాగనూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆనంద్ గౌడ్, టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు ఎల్లారెడ్డి, నేరడగం మాజీ ఎంపీటీసీ మౌలాలి, రాఘవేంద్ర, పురుషోత్తం గౌడ్, ఈశ్వర్ యాదవ్, బాలప్ప, ఆనంద్, మాగనూరు సూర్య న్యూస్ రిపోర్టర్ ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళల విద్యాభివృద్ధికి ఫాతిమా షేక్ కృషి మరువలేనిది. మైనార్టీ గురుకుల ప్రిన్సిపల్ కిరణ్మయి.



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** మహిళల విద్యాభివృద్ధికి ఫాతిమా షేక్ చేసిన కృషి మరువలేనిదని మైనార్టీ గురుకుల ప్రిన్సిపల్ కిరణ్మయి అన్నారు. గురువారం పట్టణంలోని మైనార్టీ గురుకుల పాఠశాలలో ఫాతిమా షేక్ జయంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు, ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఫాతిమా షేక్ సావిత్రిబాయి పూలే సహోపాధ్యాయి పూలే దంపతులతో కలిసి అసమానతలపై పోరాడిన దీశాలి అని అన్నారు. సామాజికంగా ఆర్థికంగా వెనుకబడిన వర్గాల పాలిట ఫాతిమా షేక్ చదువుల తల్లి అని ఈ సందర్భంగా ప్రిన్సిపల్ కిరణ్మయి కొనియాడారు. ఫాతిమాషేక్ వేషధారణతో ఓ విద్యార్థి అందరినీ ఆకట్టుకున్నారు, ఈ కార్యక్రమంలో పాఠశాల కోఆర్డినేటర్ రూపరాణి, ఉపాధ్యాయురాలు, విద్యార్థులు, సిబ్బంది తదితరులు ఉన్నారు.

## రోడ్డు భద్రతపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలి మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ అశోక్ కుమార్



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** రోడ్డు భద్రతపై ప్రతి ఒక్కరు ఆగాన కలిగి ఉండాలని మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ అశోక్ కుమార్ తెలిపారు. రోడ్డు భద్రత మాస ఉత్సవాల్లో భాగంగా గురువారం పట్టణంలోని ఆర్టీసీ డిపోలో డ్రైవర్లకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు, ప్రతి డ్రైవరు ట్రాఫిక్ నియమాలు పాటించాలని ప్రతిజ్ఞ చేయించారు, మద్యం తాగి వాహనాలు నడప రాదని పలు సూచనలు చేశారు, బస్సులో ప్రయాణికులను సురక్షితంగా గమ్యానికి చేర్చాలని సూచించారు, ట్రాఫిక్ నిబంధనలు ప్రతి ఒక్కరు పాటించాలన్నారు, అనంతరం ఉత్తమ మెకానిక్ సర్టిఫికెట్లను అందజేశారు, ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్ సుభాషిని, డిప్యూటీ ఆర్ ఎం శ్యామల, ట్రాఫిక్ ఇన్చార్జి ఇన్స్పెక్టర్ శ్వేత, మెయింటెనెన్స్ ఇంచార్జి రాములు, సూపర్వైజర్లు, ఆర్టీసీ డ్రైవర్, సిబ్బంది తదితరులు ఉన్నారు.

## టీటీడీ చైర్మన్ వెంటనే రాజీనామా చేయాలి! దైవ దర్శనానికి వస్తే భక్తుల ప్రాణాలు తీస్తారా? బీఎస్పీ నారాయణపేట జిల్లా బొదిగెలి శ్రీనివాస్



**మరికల్ మేజర్‌న్యూస్:** తిరుమల తిరుపతి దేవస్థాన చైర్మన్ వెంటనే రాజీనామా చేయాలని బీఎస్పీ నారాయణ పేట జిల్లా అధ్యక్షులు బొదిగెలి శ్రీనివాస్ డిమాండ్ చేశారు.గురువారం మరికల్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దైవ దర్శనానికి వెళ్తే కనీస భద్రత కల్పించకుండా భక్తుల ప్రాణాలు తీస్తారా అంటూ ప్రశ్నించారు.టీటీడీ అధికారుల నిర్లక్ష్యంతోనే స్వామి వారి భక్తులు మరణించారని దీనికి టీటీడీ చైర్మన్ పూర్తి బాధ్యత వహించాలన్నారు.మరణించిన వారి కుటుంబాలకు ఎక్స్ గ్రేసియా చెల్లించి, టీటీడీలో ఉద్యోగాలు ఇవ్వాలన్నారు. పాలక మండలి మొత్తం ఉత్తుత్తి ప్రచారానికే ప్రాధాన్యత ఇస్తూ సామాన్య భక్తుల కోసం కనీస భద్రత కల్పించడంలో పూర్తిగా విఫలమయ్యారని ఆరోపించారు. మరో సారి ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలి సూచించారు.

# తిరుమలలో తొక్కిసలాట దురదృష్టకరం మృతులకు ప్రగాఢ సంతాపం మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నందు



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** వైకుంఠ ద్వార దర్శనం టికెట్ల కోసం తిరుపతిలో ఏర్పాటు చేసిన కేంద్రాల వద్ద తొక్కిసలాటలు చోటు చేసుకున్న ఘటనలో ఆరుగురు మృతి చెందడం దురదుష్టకరమని నారాయణపేట మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నందు నామాజీ ఒక ప్రకటనలో ఆవేదన వ్యక్తం చేశారు. మృతులకు ప్రగాఢ సంతాపం వ్యక్తం చేస్తున్న కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు.భగవంతుడి దర్శనం కోసం వచ్చిన భక్తులు దుర్మరణం పాలవడం దురదృష్టకరం క్షతగాత్రులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆ రాష్ట్ర ప్రభుత్వ వైద్య ఆరోగ్య శాఖను కోరారు. క్షతగాత్రుల్లో ప్రాంతాల వారికి సహకరించే విధంగా వెంటనే తగిన ఏర్పాట్లు చేయాలని అలాగే ఆలయ ఈవో చైర్మన్లు వారిని పరామర్శించి మనోధైర్యం ఇచ్చే బాధ్యతలు టీటీడీ పాలక మండలి తీసుకోవాలనీ కోరారు.

# వాహనదారులు రోడ్డు భద్రత నియమాలు పాటించాలి : ఎస్సై గాయత్రి



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** వాహనదారులు రోడ్డు భద్రత నియమాలు పాటించాలనీ ఎస్సై గాయత్రి అన్నారు.జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఆదేశాల మేరకు రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా గురువారం నారాయణపేట జిల్లా కేంద్రంలోని కొత్త బస్టాండ్ వద్ద వాహనదారులకు రోడ్డు భద్ర త నియమాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై గాయ త్రి మాట్లాడుతూ వాహ నదారులు రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని వాహనాలకు సంబంధించిన అన్ని ధ్రువపత్రాలు కలిగి ఉండాలని తెలిపారు. ప్రతి ఒక్కరు రోడ్డు భద్రత నియ మాలు పాటిస్తే రోడ్డు ప్రమా దాలని చాలావరకు నివారించవచ్చని సూచించారు. వాహనదారులు రాష్ డ్రైవింగ్ చేయరాదని మద్యం సేవించి వాహనాలు నడపరాదని, హెల్మెట్ సీట్ బెల్ట్ ఉపయో గించాలని, మితిమీరిన వేగం తో వాహనాలు నడపరాదని, త్రిబుల్ రైడింగ్ చేయరాదు అని అన్నారు. వాహనాలు నడిపే సమయంలో కుటుంబ సభ్యులను దృష్టిలో ఉంచు కొని వాహనాలు నడిపితే చాలావరకు రోడ్డు ప్రమా దాలను నివారించే అవకాశం ఉంటుందని అన్నారు.ప్రతి ఒక్కరు రోడ్డు భద్రత నియ మాలు పాటించి సురక్షితంగా తమ గమనస్థానాలకు చేరుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏ ఎస్సై ఆంజనేయులు, ఎచ్ సి నారా యణ, పి సిలు హన్మంతు, సంతోష్, శ్రీనివాసులు, వాహ నదారులు తది తరులు పాల్గొన్నారు.

## తెలంగాణ బీజేపీ రాష్ట్ర కార్యాలయంపై కాంగ్రెస్ గుండాల దాడి అప్రజాస్వామికం బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షుడు మహేష్ సాగర్



**మక్తల్ మేజర్ న్యూస్ :** తెలంగాణ బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యాలయం పైన ఈనెల 7న యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు గూండాలాగా, రౌడీల్లా వ్యవహరిస్తూ.. రాళ్లతో, కర్రలతో చేసిన దాడి అప్రజాస్వామికం అని బిజెపి మక్తల్ శాఖ దీనిని తీవ్రంగా కండిస్తుంది.అని ఇది పిరికిపిందల చర్య ఇలాంటి దుర్మార్గమైన రాజకీయాలకు కేరాఫ్ అడ్రస్ అయిన కాంగ్రెస్ పార్టీ తన తీరును మార్చుకోకపోతే పరిస్థితులు తీవ్రంగా ఉంటాయని బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు మహేసాగర్ హెచ్చరించారు. ఎన్నికల సమయంలో రాష్ట్ర ప్రజలకు అమలు చేస్తామన్న ఆరు గ్యారెంటీలను అమలు చేయడంలో కాంగ్రెస్ పార్టీ పూర్తిగా విపలమైందని ప్రజల దృష్టిని మరల్చడానికే ఇటువంటి దాడులకు పాల్పడి రాష్ట్రంలో ప్రజాస్వామ్యాన్ని కూని చేస్తుందని రాష్ట్రంలో పార్టీ నాయకుల వ్యవహార శైలి నచ్చకపోతే ప్రజాస్వామ్యంలో నిరసనలతో వారి వైఖరి తెలియజేయాలి గాని ఇలా దాడులకు పాల్పడడం సిగ్గుచేటు అని వెంటనే రాష్ట్ర కార్యాలయం పై దాడి చేసిన గుండాలను శిక్షించాలని ఎలాంటి దాడులకు పాల్పడని బిజెపి నాయకులను విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని మహేష్ సాగర్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు పీ.కే.నరసింహ, రాజాగౌడ్, బ్యాటరీ రాజు, ఆంజనేయులు, రామకృష్ణ, దండు శీను,ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

## మదనాపురం మండలం బిజెపి అధ్యక్షునిగా వంగూరు రామకృష్ణారెడ్డి ఎన్నిక



**మదనాపురం మేజర్ న్యూస్ :** మదనాపురం మండలం భారతీయ జనతా పార్టీ రెండవసారి అధ్యక్షునిగా అజ్జకొల్ గ్రామానికి చెందిన వంగూరు రామకృష్ణారెడ్డి ఎన్నికయ్యారు. అధ్యక్షులు మాట్లాడుతూ నన్నునమ్మి పార్టీ అధ్యక్షులుగా నియమించిన సందర్భంగా మహబూబ్నగర్ పార్లమెంటు సభ్యురాలు గౌరవనీయులు శ్రీమతి డీకే అరుణమ్మ కు , మహబూబ్నగర్ బిజెపి పార్లమెంటు కన్వీనర్ పవన్ కుమార్ రెడ్డి కి , దేవరకద్ర నియోజకవర్గం బిజెపి ఇన్చార్జ్ కొండ ప్రశాంత్ రెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు అదేవిధంగా నన్ను నియమిస్తూ ప్రకటించిన బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, పార్లమెంట్ ఇన్చార్జి, గౌరవనీయులు శ్రీ దుగ్యాల ప్రదీప్ కుమార్ కు సహ ఇన్ చార్జ్ పాండురంగారెడ్డి, మహబూబ్నగర్, వనపర్తిజిల్లాల అధ్యక్షులు గౌ, లు, శ్రీనివాస్ రెడ్డి,నారాయణ జిల్లా, ప్రధాన కార్యదర్శులతోపాటు నా ఎన్నికనియామానికి,సహకరించిన గ్రామాల బూతు అధ్యక్షులకు, కార్యకర్తలకు, అభిమానులకు ప్రతి ఒక్కరికి ప్రత్యేక కృతజ్ఞతలు.నాపై నమ్మకం ఉంచి రెండవసారి బిజెపి మండల అధ్యక్షునిగా నియమించినందుకు గ్రామ గ్రామాన పార్టీ బలోపేతానికి కృషి చేస్తూ స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా పార్టీ విజయానికి గ్రామాల బిజెపి నాయకులతో పాటు కార్యకర్తలను కలుపుకొని, నా వంతు కృషి చేస్తానని తెలిపారు.

## నేడు బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం



**నర్వ మేజర్ న్యూస్:** తెలంగాణ రాష్ట్ర %దీ=వా% పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఫిలిప్ మేరకు మక్తల్ మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు నారాయణపేట జిల్లా నర్వ మండలంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల లో ఇచ్చిన హామీ ప్రకారం రైతులకు రైతు భరోసా ఎకరానికి 15000 చెల్లించాలని డిమాండ్ చేస్తూ నర్వ మండలంలో ఎంఆర్ ఓ ఆఫీస్ ముందు బి ఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం ఉంటుందని బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షులు వి మహేశ్వర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. నేడు ఉదయం 10 గంటలకు బి ఆర్ ఎస్ పార్టీ పెద్దలు ముఖ్య నాయకులు మండల నాయకులు వివిధ గ్రామాల అధ్యక్షులు కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయవలసిందిగా నర్వ మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు వి మహేశ్వర్ రెడ్డి కోరారు.

## సిటిజన్ ఫీడ్ బ్యాక్ క్యూఆర్ కోడ్ పోస్టర్‌ను ఆవిష్కరించిన జిల్లా ఎస్పీ



**వనపర్తి క్రైమ్ మేజర్ న్యూస్ :** తెలంగాణ రాష్ట్ర డిజిపి జితేందర్, ఐపీఎస్ తెలంగాణ పోలీస్ సేవలపై ప్రజల అభిప్రాయము తెలుసుకోవడానికి డిజిపి ఆఫీసు నుండి నూతనంగా తయారుచేసిన క్యూఆర్ కోడ్‌ను ఈరోజు లాంఛనంగా ప్రారంభించగా అందుకు సంబంధించిన పోస్టర్స్ ను జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ మరియు వనపర్తి డిఎస్పీ, వెంకటేశ్వరావు, పోలీసు అధికారులు సిబ్బంది సమక్షంలో ప్రజా అభిప్రాయంకు సంబంధించిన క్యూఆర్ కోడ్ పోస్టర్ను ఆవిష్కరించారు. విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జిల్లా పరిధిలోని అన్ని పోలీస్ స్టేషన్ యందు, సర్కిల్ కార్యాలయాలు, డిఎస్పి కార్యాలయంలో , జిల్లా పోలీసు కార్యాలయంలో ఫిర్యాదు దారులకు సంబంధించి వారి ఫిర్యాదుల పట్ల సంబంధిత పోలీస్ సిబ్బంది స్పందించిన తీరు , పోలీస్ సిబ్బంది పట్ల ప్రజలు ఏ విధంగా తమ అభిప్రాయ సేకరణ ను సరికొత్త నూతన సాంకేతికత క్యూఆర్ కోడ్ ద్వారా నవీకరించబడిందని తెలియజేశారు. ఇంతకు మునుపు పద్ధతిలో లేనటువంటి పోలీసు సేవలు పిర్యాదులకు మరియు బాధితులు తమ అభిప్రాయాన్ని ప్రస్తుతం సులభంగా అందించడానికి ఇలాంటి ప్రక్రియను ప్రారంభించడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ %ు=%కోడ్ పోస్టర్లు ప్రతి పోలీస్ స్టేషన్లో, సర్కిల్ కార్యాలయాల్లో డి.ఎస్పి ఆఫీసులో, ఐదు ప్రదేశాలలో రిసెప్షన్, పోలీస్ స్టేషన్ ముందు బాగాన ప్రజలకు విజబుల్ ఉండే విధంగా ఏర్పాటు చేయడం జరుగుతుందనీ అన్నారు. ప్రజలు వారి అభిప్రాయాలు ఫీడ్ బ్యాక్/ తెలియజేసే అంశాలు ఫిర్యాదులు/ పిటిషన్ ఎఫ్ఐఆర్ /ఫైర్ ఈ చాలన్ ట్రాఫిక్ ఉల్లంఘనలు పాస్ పోర్ట్ ధ్రువీకరణ ఇతర అంశములు పై అంశాలపై %ు=% కోడ్ (https://qr.me-qr.com/aZMTxHDm) స్కాన్ చేసి అభిప్రాయాలు తెలియజేయాలి. రేటింగ్ ఇవ్వవచ్చు జిల్లా ప్రజలు ఈ %ు=% కోడ్ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎస్పి గారు కోరారు.ఈ కార్యక్రమంలో వనపర్తి డిఎస్పి వెంకటేశ్వర రావు, డిసిఆర్బి డిఎస్పి, ఉమామహేశ్వర్, వనపర్తి సిఐ, కృష్ణ, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు, అప్పలనాయుడు, శ్రీనివాస్, పోలీస్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## మృతునికుటుంబానికి పదివేల రూపాయల ఆర్థిక సాయం అందించిన బిఆర్ఎస్ నాయకులు..



**వెల్దండ. మేజర్ న్యూస్ :** మండల కేంద్రానికి చెందిన మాజీ జాతీయ ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ బస్సుమోని శ్రీను ఇటీవల అకస్మాత్తుగా మృతి చెందాడు. శ్రీను కుటుంబాన్ని గురువారం మండల బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు పరామర్శించి ఓదార్చారు. అనంతరం పార్టీ తరఫున రూ. 10 వేల ఆర్థిక సహాయం అందజేసి కుటుంబానికి ఎల్లవేళలా పార్టీ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ పుట్టారామిరెడ్డి. మాజి వైస్ ఎంపీపీ వెంకటయ్య గౌడ్, ఐజాక్,నాయకులు నిరంజన్. జంగిలి నిరంజన్ వెంకట్ రెడ్డి, గుద్దటి ప్రభాకర్ బి ఆర్ ఎస్ పార్టీ మండల నాయకులు చంద్రమోహన్ రెడ్డి, జోగయ్య, చల్ల మధుసూదన్ రెడ్డి. జంగయ్య, ప్రసాద్, కొప్పు నాగయ్య తిరుపతిరెడ్డి, మండల యువ నాయకులు జంగిలి ఆనంద్, పోలే అశోక్, ఈదులపల్లి శ్రీనివాసులు , వెంకటయ్య, జోగు రవికుమార్, సైదులు, ప్రవీణ్, శ్రీనివాస్ గౌడ్, కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి సీనియర్ ఖో ఖో పోటీలకు ఎంపికైన బాలబాలికలు



**మక్తల్ మేజర్ న్యూస్ :** గత డిసెంబర్ 19 న కల్వకుర్తి పట్టణంలో జరిగిన ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా స్థాయి సీనియర్ మహిళల ఖో ఖో ఎంపికలో మండల పరిధిలోని కర్ని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని శశిరేఖ,గుర్లపల్లి గ్రామానికి చెందిన అనిత పాల్గొన్నారని కర్ని పాఠశాల పిడి,కోచ్ బి.రూప తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... ఖో ఖో క్రీడల్లో క్రీడా మెలకువలను, క్రీడా ప్రతిభను చాటి రాష్ట్రస్థాయి సీనియర్ ఖో ఖో పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. ఈ నెల 2 నుండి 8వ తేదీ వరకు కల్వకుర్తి పట్టణంలో జరిగిన ఖో ఖో క్యాంపులో మెరుగైన శిక్షణ పొంది, ఈ నెల 9 నుండి 11 వరకు వరంగల్ గీసుకొండలో జరుగు రాష్ట్రస్థాయి 57వ సీనియర్ ఖో ఖో మహిళా క్రీడల్లో పాల్గొంటున్నారని రూప తెలిపారు. పిడి బి. రూపను రాష్ట్ర ఖో ఖో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కృష్ణమూర్తి అఫీషియల్ గా నియమించి, రాష్ట్రస్థాయి ఖో ఖో క్రీడలను ఆడించుటకు సమాచారమిచ్చినట్లు బి. రూప తెలిపారు. రాష్ట్రస్థాయి సీనియర్ మహిళ ఖో ఖో క్రీడలకు ఎంపికైన శశిరేఖను, అనితను, అఫీషియల్ గా ఎంపికైన పిడి బి.రూపను రాష్ట్ర ఖో ఖో అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు రాష్ట్ర మార్క్ ఫెడ్ చైర్మన్ రాఘవరెడ్డి, కృష్ణమూర్తి, ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా ఖో ఖో అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు ఒబేదుల్లా కొత్వాల్, విలియం, ఉపాధ్యక్షులు బి.గోపాలం, బాల రాజయ్య, డి వై ఎస్ ఓ వెంకటేష్ శెట్టి, కర్ని పాఠశాల హెచ్ఎం వెంకటయ్య గౌడ్, ఉపాధ్యాయ బృందము, విద్యార్థులు అభినందించారు.

## లక్ష డప్పులు వెయ్యి గొంతుకలు...



**కోస్గి మేజర్ న్యూస్:** మందే మాదిగల గుండెచప్పుడు మందకృష్ణ మాదిగ పిలుపుమేరకు లక్ష డప్పుల కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా డప్పు కళాకారుల సంఘం అధ్యక్షుడు ప్రమోద్ మాదిగ అన్నారు. గురువారం కోస్గి పట్టణంలో దండోరా ధూంధాం కళబృదం వెయ్యి గొంతులు, లక్ష డప్పులు మహా కళా ప్రదర్శన పట్టణంలో నిర్వహించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మాదిగ జాతి గొప్పతనాన్ని మాదిగ జాతికి జరిగిన నష్టాన్ని, హక్కుల సాధన, ఏబీసీడీ వర్గీకరణ వంటి అంశాలను తెలియజేస్తూ కళాకారులు డప్పు చప్పులతో ప్రదర్శన చేశారు. గ్రామాలలో మండలాలలో కళాకారులు తమ ఆటపాటల ద్వారా ఫిబ్రవరి 7న జరిగే లక్ష డప్పులు వెయ్యి గొంతులు పిలుపునందుకుని ప్రతి మాదిగ బిడ్డ డప్పు తీసుకొని హైదరాబాద్ తరలివచ్చి కళాకారుల దండోరా ధూమ్ ధామ్ గా నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డప్పు కళాకారుల సంఘం నాయకులు రొట్టె శేఖర్,మొల్గర కురుమయ్య,డప్పు, కళాకారులు డప్పు నాగరాజు వర్మ, జిల్లా ప్రచార కార్యదర్శి వీరపాగ శివకుమార్, ఝాన్సీ, బాలేశ్వర, రోజా, ప్రవీణ్, నారాయణపేట జిల్లా డప్పు కళాకారుల సంఘం అధ్యక్షులు ప్రమోద్ మాదిగ, ప్రధాన కార్యదర్శి సురేందర్, దుబాయ్ కృష్ణ, ముదిరెడ్డిపల్లి కృష్ణ,ఎమ్మార్పీఎస్ నాయకులు జిల్లా అధ్యక్షులు కళ్యాణ్ మాదిగ, తదితరులు పాల్గొన్నారు.

## మార్కెట్ కమిటీ డైరెక్టర్ల ను సన్మానించిన ముస్లిం మత పెద్దలు



**మక్తల్ మేజర్ న్యూస్ :** పట్టణములోని మస్జిద్ షేక్ చాంద్ ఫైజుల్ ఉల్ ఉలూంలో ముస్లిం మత పెద్దలు మౌలానా అలీం కౌసర్, నాసిర్ బిన్ కలది ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నికైన మార్కెట్ కమిటీ డైరెక్టర్లు షాలం, మొహమ్మద్ ఫయాజ్ లకు ఘనంగా సన్మానించారు. అనంతరం ముస్లిం మత పెద్దలు మాట్లాడుతూ... ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి మైనారిటీలకు రెండు డైరెక్టర్ పోస్టులు ఇవ్వడం పై ధన్యవాదలు తెలిపారు. ఈ సందర్భంగా కమిటీ అధ్యక్షులు, ఉపాధ్యక్షులు డైరెక్టర్ లకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మైనారిటీ పెద్దలు టైలర్ జమీర్, కోఆప్షన్ సభ్యులు శంషాద్దిన్, మెకానిక్ బారీ, తాహేర్, హాసన్, ఖురోషి హనీఫ్, జీలాని, కమిటీ సభ్యులు యువకులు పాల్గొన్నారు.

### కొత్త 33/11 విద్యుత్ ఉపకేంద్రాన్ని ప్రారంభించిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క



**రేవల్లి మేజర్ న్యూస్ :** తలుపునూరు గ్రామంలో కొత్తగా ఏర్పాటుచేసిన 33/11%ఎజ% విద్యుత్ ఉప కేంద్రాన్ని గురువారం డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క ప్రారంభించారు. ఈ విద్యుత్ ఉప కేంద్రాన్ని రూ. 2.06 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించారు. ఈ విద్యుత్ ఉప కేంద్రా ద్వారా రేవల్లి మండలంలోని తలుపునూరు గ్రామం, తలుపునూరు తండా, రేవల్లి, కేశంపేట, తుడుకుర్తి గ్రామాల పరిధిలోని గృహ, వ్యవసాయ భూములకు లో వాల్టేజ్ కరెంట్ కష్టాలు తీరనున్నాయి. ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే తుడి మెఘా రెడ్డి పుష్పగుచ్చం అందజేసి శాలువాతో స్వాగతం పలికారు. ఆయన వెంట నాగర్ కర్నూల్ ఎంపీ మల్లు రవి, రాష్ట్ర ప్రణాళిక ఉపాధ్యక్షులు చిన్నారెడ్డి, రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డిలకు జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, ఎస్పీ రావుల గిరిధర్ ఆధ్వర్యంలో పోలీసులచే గౌరవ వందనాలు పొందారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ, రెవెన్యూ శాఖ, మండల ప్రజలు, కాంగ్రెస్ నాయకులు, పోలీస్ సిబ్బంది పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఆర్డీఎస్ నీటి విడుదలలో సంపత్ కుమార్ కీలక పాత్ర

### - మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లిన సంపత్
### - ఈ ఎన్ సి అధికారులకు ఆదేశాలు ఇచ్చిన మంత్రి



**అలంపూర్ మేజర్ న్యూస్ :** ఆర్డీఎస్ నీటి విడుదలలో అలంపూర్ మాజీ ఎమ్మెల్యే చతిస్గడ్ ఏఐసిసి కార్యదర్శి సంపత్ కుమార్ కృషి ఎంతో ఆమోదం అని ఆర్డిఎస్ మాజీ చైర్మన్ తనగల సీతారాం రెడ్డి అన్నారు. గురువారం రోజు ఆయన హైదరాబాదులోని మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్ నివాసంలో కలిసి అలంపూర్ మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్ ఆర్డీఎస్ నీరు విడుదలలో ఎంతో కీలక పాత్ర పోషించారని అన్నారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్ మాట్లాడుతూ, ఆర్ డి ఎస్ నీటి విడుదల లో జరిగిన తప్పిదాన్ని సవరించడానికి సంబధిత అధికారులతో మాట్లాడిన ఏఐసీసీ కార్యదర్శి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ఏస్. ఏ. సంపత్ కుమార్, నిన్న నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ రెడ్డి దృష్టి కి తీసుకువెళ్లి నీరు విడుదలలో రైతులకు ఎంతో ఉపయోగకరంగా ఈ రాష్ట్ర ప్రభుత్వం ఉన్నదని అన్నారు. ఈ ఎన్ సి అధికారులకు ఆదేశాలు జారీ చేసిన మంత్రి ఉత్తమ్ కుమార్ కు మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. నిన్న ఉదయం 10 గంటలకు జరిగిన ఆర్డీఎస్ నీటికి ఇండెంట్ పెట్టడం జరిగింది కానీ అది ఆర్డీఎస్ కు సంబంధించిన ఇండెంటు మాత్రమే రోజుకు 1500 క్యూసెక్కుల చొప్పున ఏడు రోజులు నీళ్లు వదులుతారు. కానీ ఈ నీళ్లు తుమ్మిళ్ల లిఫ్ట్ వరకు చేరవు ఆ విషయం దృష్టిలో పెట్టుకొని మాజీ శాసనసభ్యులు ఏఐసీసీ కార్యదర్శి డాక్టర్ ఎస్ ఏ సంపత్ కుమార్ ఆంధ్రప్రదేశ్ సంబంధించిన కర్నూలు ఏస్ .ఈ . తో, చరవాణిలో మాట్లాడి కర్నూల్ ఇండెంట్ ని కూడా ఈ రెండు రోజుల్లో పెట్టమని కోరడం జరిగింది. దీనిపై కర్నూలు ఇరిగేషన్ ఎస్. ఈ. సానుకూలంగా స్పందించడం జరిగింది. వారు నీరు వదిలినచో తుమ్మిళ్ల లిఫ్ట్ కు ఉపయోగపడే విధంగా ఉంటుందని ఆయన అన్నారు. తెలంగాణ రాష్ట నీటి పారుదల శాఖ మంత్రి వర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, దృష్టికి యిట్టి విషయాన్ని సంపత్ కుమార్ తీసుకెళ్ళడం తో ఉత్తమ్ కుమార్ చొరవ తీసుకుని ఈ ఎన్ సి తెలంగాణ అధికారులతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఈ ఎన్ సి అధికారులను సమన్వయపరిచి ఆంధ్ర ఇండెంట్ పెట్టడానికి వారిని ఒప్పించడం జరిగిందన్నారు. ఈ నీళ్లు రావడానికి ఇంకా ఏడు రోజులు సమయం పట్టవచ్చు అని అందాజుగా తెలియజేయడం జరిగింది .స్థానిక ఎమ్మెల్యే ఎమ్మెల్సీ లు విషయాలు ఏమీ తెలియకుండా ఇట్టి విషయాలు తెలియకుండా చరవాణిలో నీళ్లు మేమే వదిలామని మూడు రోజుల్లో నీళ్లు వస్తాయని రైతులను మభ్య మభ్య పెడుతున్నారన్నారు. ప్రజలు వాస్తవస్తావాలను గమనించి స్థానిక అలంపూర్ ఎమ్మెల్యే ,ఎమ్మెల్సీ , మొసలి కన్నీటిని ,కపట ప్రేమని , దొంగ నాటకాలను ఎప్పటికప్పుడు గుర్తించగలరనీ ఆర్ డి ఎస్ మాజీ కమిటి అధ్యక్షులు సీతారామ రెడ్డి రైతులను కోరారు. అదేవిధంగా సమస్య పై వెంటనే స్పందించిన మంత్రి ఉత్తమ్ కుమార్ కి ,డాక్టర్ ఎస్. ఏ. సంపత్ కుమార్ కి ,ఆయకట్టు రైతుల తరుపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# విద్యార్థులందరూ ఆర్థిక అక్షరాస్యత పై అవగాహన కలిగి ఉండాలి

### - మదనాపూర్ ఎమ్మార్వో అబ్రహం లింకన్



**మదనాపూర్ మేజర్ న్యూస్ :** మదనాపూర్ మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా డిపాజిటర్ ఎడ్యుకేషన్ అండ్ అవేర్నెస్ వర్క్ షాప్ కు ముఖ్యఅతిథిగా ఎమ్మార్వో అబ్రహం లింకన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా అబ్రహం లింకన్ మాట్లాడుతూ విద్యార్థులు అందరూ కూడా ఆర్థిక అక్షరాస్యతపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని అలాగే బ్యాంకు సేవలను చక్కగా వినియోగించుకొని భవిష్యత్తులో అభివృద్ధి చెందాలని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్యాంక్ మేనేజర్ అశోక్ కుమార్ మాట్లాడుతూ బ్యాంకులో లభించే వివిధ ఖాతాల గురించి మరియు చిన్నతనం నుంచే బడ్జెట్ పై, ఆర్థిక ప్రణాళిక పై పూర్తి అవగాహన కలిగి ఉండాలని తెలియజేశారు. ఈ వర్క్ షాప్ సొసైటీ ఫర్ సోషల్ ట్రాన్స్ఫర్మేషన్ ఆధ్వర్యంలో ప్రాజెక్ట్ డైరెక్టర్ వి. ఆంజనేయులు మరియు ప్రాజెక్ట్ మేనేజర్ వి.అశోక్ కుమార్ పర్యవేక్షణలో నిర్వహించడం అయినది.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మదనాపూర్ ఏపిఎం కృష్ణవేణి మాట్లాడుతూ విద్యార్థులు అందరూ కూడా బాగా చదువుకుంటే బ్యాంకులలో అనేక రుణాలు అందుబాటులో ఉన్నాయని వాటిని వినియోగించుకొని మంచిగా అభివృద్ధి చెందాలని తెలియజేశారు. మదనాపూర్ జడ్పీహెచ్ హైస్కూల్ హెడ్మాస్టర్ మద్దిలేటి మాట్లాడుతూ ప్రతి ఒక్క విద్యార్థి కూడా నామిని గురించి పూర్తిగా తెలుసుకోవాలి అని ఇలాంటి కార్యక్రమాలు మా పాఠశాలలో నిర్వహించడం చాలా ఆనందదాయకమని తెలియజేశారు.ఈ అవకాశాన్ని విద్యార్థులు అందరూ తప్పకుండా వినియోగించుకొని ఆర్థిక అక్షరాస్యత పై పూర్తి అవగాహన కలిగి ఉండాలని చెప్పారు. అదేవిధంగా ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కానిస్టేబుల్ శివ మాట్లాడుతూ విద్యార్థులందరూ కూడా సైబర్ నేరాలు పట్ల పూర్తి అవగాహన కలిగి ఉండాలని ఏదైనా మోసానికి గురైతే తక్షణమే 1 9 3 0 టోల్ ఫ్రీ నెంబర్ కి కాల్ చేసి ఫిర్యాదు చేయాలని తెలియజేశారు. అదేవిధంగా ఈ కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్ అశోక్ మాట్లాడుతూ ఉద్గం పోర్టల్ మరియు విద్యాలక్ష్మి పోర్టల్ గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మరొక రిసోర్స్ పర్సన్ శేఖర్ రెడ్డి మాట్లాడుతూ కేవైసీ, పిన్ నెంబర్లను, ఓటిపి లాంటి వివరాలను ఇతరులకు తెలియజేయకూడదని తెలియజేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ట్రైనర్ మస్తానయ్య మాట్లాడుతూ బ్యాంకులు అందించేటువంటి ఇన్సూరెన్స్ గురించి పూర్తి అవగాహన కలిగి ఉండాలని మరీ ముఖ్యంగా ప్రధానమంత్రి జీవనజ్యోతి, ప్రధానమంత్రి సురక్ష సమృద్ధి యోజన మీ యొక్క తల్లిదండ్రులకు తప్పకుండా బ్యాంకులో నమోదు చేసుకోవాలని తెలియజేశారు. చివరిగా ప్రోగ్రాం కోఆర్డినేటర్ బీచుపల్లి మాట్లాడుతూ విద్యార్థులకు చిన్నతనం నుంచే పొదుపు అనేది చాలా ముఖ్యమని పొదుపు చేసుకోవడం వల్ల అనేక ప్రయోజనాలు కలుగుతాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల యొక్క అధ్యాపక బృందం మరియు విద్యార్థులు పాల్గొనడం జరిగినది.

# కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలోనే గ్రామాలు అభివృద్ధి

### - కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలందరూ అండగా నిలవాలి
### - వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ప్రశాంత్
### - గ్రామ పార్టీ నాయకులు పోతురాజు రాములు



**మదనపురం మేజర్ న్యూస్ :** ప్రజా ప్రభుత్వ హయాంలోనే ప్రతి గ్రామంలో అనేక అభివృద్ధి పనులు చేయడం జరుగుతుందని మార్కెట్ చైర్మన్ ప్రశాంత్,గ్రామ పార్టీ నాయకులు పోతురాజు రాములు అన్నారు.వనపర్తి జిల్లా మదనాపురం మండలం తీర్మాలయాపల్లి గ్రామంలో సీసీ రోడ్డు నిర్మాణం కొరకు రూ.5 లక్షల వ్యయంతో చేపట్టిన పనులకు స్థానిక కాంగ్రెస్ పార్టీ గ్రామ,మండల నాయకులతో కలిసి భూమి పూజ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గ్రామాలలోని అభివృద్ధి పనులకు,మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం కట్టుబడి ఉందని కోరారు.అభివృద్ధికి కృషి చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలందరూ అండగా నిలవాలని కోరారు.అభివృద్ధి,సంక్షేమ పథకాల అమలులో తెలంగాణ రాష్ట్రం దేశానికే దిక్సూచిగా మారిందన్నారు.పనుల్లో నాణ్యత ప్రమాణాలను పాటించాలని,రోడ్లపై వర్షం నీరు నిలవకుండా తగు జాగ్రత్తలు పాటిస్తూ.. సీసీ రోడ్లను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నాగన్న,మార్కెట్ డైరెక్టర్ శ్రీనివాసులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు కృష్ణ,శేషన్న,దరూరు రాములు,గట్టన్నా,రాఘవేంద్ర, గట్టు,వెంకటనారాయణ,రవీందర్ రెడ్డి,టిసి నాగన్న,హనుమాన్ రావు మరియు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## పదిలో వందశాతం ఉత్తీర్ణత సాధించేలా ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు కృషి చేయాలి



**నాగర్ కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** నాగర్ కర్నూలు జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పదో తరగతి విద్యార్థులు వందశాతం ఉత్తీర్ణత సాధించేలా ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు సమిష్టి కృషి చేయాలని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అన్నారు. గురువారం సాయంత్రం నాగర్ కర్నూల్ కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ లో గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుల సంఘం డైరీ ని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించాలని, చదువులో వెనుకబడిన విద్యార్థులను గుర్తించి వారిపై ప్రత్యేక దృష్టిపెట్టి పరీక్షలలో ఉత్తీర్ణత సాధించేవిధంగా చూడాలన్నారు. అందుకోసం ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ప్రత్యేక చొరవ చూపాల్సిన అవసరం ఉందన్నారు. ప్రతి ఉన్నత పాఠశాలలో 100% ఉత్తీర్ణత సాధించేందుకు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన రుచికరమైన మధ్యాహ్న భోజనాన్ని అందించేందుకు ప్రధానోపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ చూపించాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి ఏ రమేష్ కుమార్, ప్రధానోపాధ్యాయుల సంఘం జిల్లా అధ్యక్షులు జి శ్రీనివాస్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి వెంకటరమణ, ప్రధానోపాధ్యాయులు, తిరుపతయ్య, భాస్కర్ రెడ్డి, బషీర్ అహ్మద్, లత తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగులకు అండగా ఉంటాం -అదనపు ఎస్పీ రాములు

**పాలమూరు మేజర్ న్యూస్:** ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగులకు వ్యక్తిగతంగా కాని,సామాజిక పరంగా వచ్చే సమస్యల పరిష్కారానికి తాము అండగా నిలుస్తామని జిల్లా అదనపు ఎస్పీ రాములు భరోసా ఇచ్చారు.గురువారం స్థానిక పారిశ్రామిక వాడలోని



సీనియర్ సిటిజన్ ఫోరం కార్యాలయంలో నిర్వహించిన ఆర్టీసీ రిటైర్డ్ ఎంప్లాయిస్ ఫోరం సర్వసభ్య సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు.రిటైర్మెంట్ అయ్యాక తమ డబ్బును కాని,ఆస్తిని కాని తమ పేరునే ఉంచుకోవాలని సూచించారు.తల్లితండ్రుల పోషణ భారాన్ని పిల్లలు విధిగా తీసుకోవాలని,నిర్లక్ష్యం వహిస్తే,2007 లో కేంద్రం తెచ్చిన వృద్ధుల సంరక్షణ చట్టం ప్రకారం శిక్షార్హులని ఆయన తెలిపారు. ప్రస్తుత సమాజంలో డిజిటల్ మోసాలు పెరిగిపోయాయని, అమాయకులే లక్ష్యంగా సైబర్ నేరగాళ్లు రెచ్చిపోతున్నారని, ఫోన్ లో వచ్చే అనవసరపు 'లింకు' లను తాకవద్దని ఆయన సూచించారు. ఏదైనా సమస్య ఎదురైనప్పుడు స్థానిక పోలీసులు సహాయం కోసం 100 కు,సైబర్ నేరాలకు గురైనప్పుడు వెంటనే 1930 కు డయల్ చేయాలని ఆయన సూచించారు.ఫోరం అధ్యక్షుడు ఎ.రాజసింహుడు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఆర్.నారాయణ,భగవంతు,శ్రీనివాస్ రెడ్డి,కేఆర్ రెడ్డి,జెఎన్ రెడ్డి,లలితమ్మ,భీమమ్మ,సీనియర్ సిటిజన్ ఫోరం అధ్యక్ష,కార్యదర్శులు జగపతిరావు,నాగభూషణం,జాతీయ వినియోగదారుల హక్కుల కమిషన్ రాష్ట్ర చైర్మెన్ బునేడ్ బాల్ రాజ్, విశ్రాంత ఉద్యోగులు పాల్గొన్నారు.

## ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క కు ఘనస్వాగతం పలికిన కాంగ్రెస్ నాయకులు..

**వెల్దండ. మేజర్ న్యూస్ :** వనపర్తి, జిల్లాలో పలు అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొనేందుకు వెళ్తున్న రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ను వెల్దండ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘన స్వాగతం



పలికారు. ఈ సందర్భంగా శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో. మాజీ సర్పంచ్ భూపతి రెడ్డి. మోతిలాల్ నాయక్. పర్వత్ రెడ్డి. వెంకటయ్య గౌడ్. కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజలు ఉన్నారు.

## రాజోలి బండ ఆర్డీఎస్ వద్ద వృధా నీటిని అరికట్టాలి : సంకపురం రాముడు



**ఐజ మేజర్ న్యూస్ :** జోగులాంబ గద్వాల్ జిల్లా రాజోలి బండ ఆర్డీఎస్ పరిధిలోని నీటి వృధాను అరికట్టాలని గురువారం రోజు రాజోలి బండ ఆనకట్టను సందర్శించిన సంకాపురం రాముడు, ఇతర మాజీ ప్రజాప్రతినిధులు జిల్లా కలెక్టర్ చొరవ తీసుకుని సెట్టర్లు లేని మూడు వెంట్లను మూయించాలి అని అన్నారు. అలంపూర్ రైతాంగం యాసంగి పంటకు సాగునీరు అందక అనేక ఇబ్బందులు పడుతున్నారు అని బుధవారం ఉదయం ఒక టిఎంసి నీటిని అధికారులు విడుదల చేశారు. ఆనకట్ట నుండి 100మీటర్లు దూరం ఆర్డీఎస్ కాలువకు ఉన్న 3 వెంట్ల ద్వారా నీరు వృధాగా బయటికి వెళుతున్నాయి. టిఎంసి నీటిలో దాదాపు 30 శాతం వృధాగా మళ్ళీ నదిలోకి కలుస్తున్నాయి.కనుక తక్షణమే జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టర్ స్పందించి వృధాగా సాగునీరు పోతున్న మూడు వెంట్లను మూయించి అలంపూర్ నియోజకవర్గ రైతాంగానికి సాగునీరు అందేలా చూడాలని అయిజ మాజీ సింగల్ విండో అధ్యక్షుడు సంకాపురం రాముడు కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి పులికల్ చిన్న హనుమంతు, మాజీ ఎంపిటిసి టీటి దొడ్డి ఉమేష్ గౌడ్, మాజీ సర్పంచ్ నౌరోజీ క్యాంపు భద్రయ్య, మాజీ నీటిసంగం నాయకుడు బ్రహ్మయ్య లు కోరుతున్నారు.

## దీపక్ ప్రజ్ఞ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన అల్లంపూర్ తాలూకా యూత్ కాంగ్రెస్ నాయకులు

**ఐజ మేజర్ న్యూస్ :** జోగులాంబ గద్వాల జిల్లా ఐజలో తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు యస్ దీపక్ ప్రజ్ఞ జన్మదిన వేడుకలో పాల్గొని కేక్ కట్ చేసి అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్ర రాజకీయాల్లో



తండ్రికి తగ్గ తనయుడుగా తన వంతు సహకారంగా కాంగ్రెస్ పార్టీకి అహర్నిశలు కష్టపడుతూ సేవ చేస్తున్న మన ప్రియతమ యువ నాయకుడు దీపక్ ప్రజ్ఞ కు హార్దిక శుభాకాంక్షలు తెలియజేసిన అల్లంపూర్ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఎం ప్రభాకర్, వడ్డేపల్లియువజన కాంగ్రెస్ అధ్యక్షుడు కృష్ణ కాంత్ మాజీ ఆర్డీఎస్ చైర్మన్ తనగల సీతారాం రెడ్డి,కార్తీక్,చిన్న పాగుంట,రాజేష్,బస్వరాజ్ తదితరులు శుభాకాంక్షలు తెలియజేశారు.

## అయ్యప్ప స్వాములకు అన్నదానం (బిక్ష) చేసిన ముస్లిం సోదరుడు మతానికి అతీతంగా మానవత్వానికి అతి దగ్గరగా ప్రేమ చూపిన ముస్లిం యువకుడు

**ఐజ మేజర్ న్యూస్ :** గద్వాల జిల్లా అయిజ పట్టణానికి చెందిన జిల్లా వక్ఫ్ బోర్డ్ జిల్లా మెంబర్ ఎండీ జమాలుద్దీన్ గురువారం ఆయన స్వగృహంలో అయ్యప్ప స్వాములకు అన్నదానం (భిక్ష) ఏర్పాటు చేశారు. అయ్యప్ప మాల ధరించిన సుమారు 30 మంది అయ్యప్ప స్వాములు ఆయన ఇంటికి చేరుకొని ప్రత్యేక పూజలు





నిర్వహించారు. పూజలో జమాలుద్దీన్ కుటుంబ సభ్యులు వాజిద్, మహిమూద్, జావిద్ పాల్గొన్నారు. అనంతరం ఆయన కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో అయ్యప్ప స్వాములు బిక్ష స్వీకరించారు. ముస్లిం నేత, కుల మతాలకు అతీతంగా అయ్యప్ప స్వాములను ఆహ్వానించి, భిక్ష ఏర్పాటు చేయడం పట్ల గురు స్వామి విష్ణువర్ధన్ రెడ్డి సంతోషం వ్యక్తం చేశారు. ఇదే ఒరవడితో అందరూ కలిసిమెలిసి జీవించాలని గురుస్వామి పేర్కొన్నారు. అన్ని మతాల సారాంశం ఒక్కటే అని, వివిధ రూపాల్లో వివిధ మతాలవారు భగవంతుడిని కొలుస్తున్నారని గురుస్వామి విష్ణువర్ధన్ రెడ్డి పేర్కొన్నారు. కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు తిరుమల్ గౌడ్, వీరశేఖర్, ఎన్.సాంబశివుడు,నాగరాజు, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి మండల అధ్యక్షురాలుగా మంగ లావణ్య ఎన్నిక

**అమరచింత, మేజర్ న్యూస్:** అమరచింత మండల బిజెపి నూతన అధ్యక్షురాలుగా కౌన్సిలర్ మంగ లావణ్య అంజి ని గురువారం నియమించారు. ఈ మేరకు నారాయణపేట జిల్లా కేంద్రంలో జరిగిన పార్టీ సమావేశంలో ఎన్నికల ఇంచార్జ్ ఖైరతాబాద్ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి సమక్షంలో మంగ లావణ్యను ఎంపిక చేసి నియామకా పత్రం అందజేసినట్టు పార్టీ నాయకులు తెలిపారు. ఉస్మానియా



విశ్వవిద్యాలయంలో ఉన్నత విద్యావంతురాలిగా ఎస్టీ మహిళగా ఉన్న మంగళ లావణ్య గత మున్సిపాలిటీ ఎన్నికల్లో అమరచింత రెండో వార్డ్ నుంచి కౌన్సిలర్ గా గెలుపొందారు. ఆమె భర్త మంగా అంజి హైదరాబాద్ యూనివర్సిటీలో ఏబీవీపీ, బీజేవైఎం శాఖలో రాష్ట్రస్థాయిలో పనిచేశారు. తమ నియామకానికి సహకరించిన ఎన్నికల ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి, ఎంపీ డీకే అరుణ, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బంగ్లా లక్ష్మీకాంత్ రెడ్డి, జిల్లా అధ్యక్షుడు పగుడాకుల శ్రీనివాసులు, ముఖ్య నాయకులకు మంగ లావణ్య కృతజ్ఞతలు తెలిపారు. బిజెపి పార్టీ పార్టీ బలోపేతంకై సమన్వయంతో మండలంలోని నాయకులతో కలిసి పనిచేస్తానని ఆమె తెలిపారు.

## కాంగ్రెస్ పార్టీ కి రాజీనామా చేసిన ఆగపోగు కుమార్.. మాజీ ఎమ్మెల్యే సమక్షంలో బిజెపి లో చేరిక

**వనపర్తి టౌన్ మేజర్ న్యూస్ :** వనపర్తి భారతీయ జనతా పార్టీ ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షునిగా పనిచేసి గత పార్లమెంటు ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీలో చేరిన వనపర్తి పట్టణానికి చెందిన సీనియర్ నాయకులు ఆగపోగు



కుమార్ అధికార కాంగ్రెస్ పార్టీలో ఇమడలేక కాంగ్రెస్ పార్టీని వదిలి తిరిగి మాతృ సంస్థలు చేరడానికి సుముఖత వ్యక్తం చేయగా బిజెపి జిల్లా అధ్యక్షుడు డి. నారాయణ ఆధ్వర్యంలో బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ శాసనసభ్యులు ఎన్విఎస్ఎస్ ప్రభాకర్ చేతులమీదుగా కండువా కప్పుకొని బిజెపి పార్టీలో చేరడం జరిగింది. కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు డి నారాయణ మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ లోకునాథ్ రెడ్డి , సబి రెడ్డి వెంకట్ రెడ్డి,పురుషోత్తం రెడ్డి, శ్రీశైలం, జ్యోతి,రమణ,చిత్తారి ప్రభాకర్,కొమ్ము సామ్యూల్, గొర్ల బాబురావు,ద్వారపోగు సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

## చట్టాలపై అవగాహన పెంచు కోవాలి

**పాలమూరు మేజర్ న్యూస్ :** చట్టాలపై అవగాహన పెంచుకొని క్షేత్రస్థాయిలో గ్రామీణ ప్రాంత ప్రజలకు న్యాయ సేవలు అందించేందుకు కృషి చేయాలని జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి సీనియర్ సివిల్ జడ్జి



డి. ఇందిర అన్నారు. గురువారం మనోన్యాయ్ కమిటీ సభ్యులకు నిర్వహించిన రెండు రోజుల శిక్షణ ముగింపు కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. పిల్లల చట్టాలు, బాల కార్మిక వ్యవస్థ, బాల్యవివాహాల నిర్మూలనలో తీసుకోవాల్సిన చర్యలపై పలు సూచనలు చేశారు. అనంతరం జిల్లా కేంద్రంలోని శిశు గృహను సందర్శించారు. ఈ కార్యక్రమంలో మనోన్యాయ్ కమిటీ సభ్యులు ప్యానెల్ లాయర్లు, పారా లీగల్ వాలంటీర్లు పాల్గొన్నారు.

## సైబర్ నేరాల పై అప్రమత్తంగా ఉండాలి : ఎస్సై ఆర్ శేఖర్

**చిన్నచింతకుంట, మేజర్ న్యూస్ :** ప్రతి ఒక్కరూ రోడ్డు నిబంధనలను పాటించాలని స్థానిక ఎస్సై ఆర్ శేఖర్ తెలిపారు. గురువారం జాతీయ రోడ్డు భద్రత వారోత్సవాల సందర్భంగా



ప్రభుత్వ జూనియర్ కళాశాల లో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రోడ్డు భద్రత సామాజిక బాధ్యత అంటూ ప్రతి ఒక్కరూ రోడ్డు నిబంధనలను పాటిస్తే ప్రమాదాలను అరికట్టవచ్చని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో కళాశాల ప్రిన్సిపాల్ ప్రసన్న రాణి, కళాశాల అభివృద్ధి కమిటీ సభ్యులు ఎస్ సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి మండల అధ్యక్షుడిగా గొంగల ఈశ్వర్

**అలంపూర్ మేజర్ న్యూస్ :** భారతీయ జనతా పార్టీ అల్లంపూర్ మండల అధ్యక్షుడుగా గొంగల ఈశ్వర్ ఏకగ్రీవంగా ఎన్నిక కావడం జరిగింది. గురువారం రోజు గద్వాల లోని గద్వాల బిజెపి



ఎలక్షన్ రిటర్నింగ్ ఆఫీసర్ విద్యాసాగర్ రెడ్డి గొంగల ఈశ్వర్ కు మండల బిజెపి అధ్యక్షునిగా నియామక పత్రం అందజేశారు. అలాగే అలంపూర్ టౌన్ అధ్యక్షుడిగా శరత్ బాబు ఎన్నిక కావడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎన్ .వి .ఎస్ .ప్రభాకర్, జిల్లా అధ్యక్షుడు రామచంద్ర రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి సిద్ధారెడ్డి, రాష్ట్ర ఓబిసి ప్రోగ్రాం కన్వీనర్ నాగ మల్లయ్య ,తదితరులు పాల్గొన్నారు.

## యువక మండలి అధ్యక్షునికి శుభాకాంక్షలు తెలిపిన ఎస్ సూర్య మోహన్ రెడ్డి

**మరికల్ మేజర్ న్యూస్ :** మరికల్ మండలం యువక మండలి నూతన అధ్యక్షునిగా ఎన్నుకోబడిన శ్రీకాంత్ రెడ్డి కి మరియు యువత మండలి కార్యవర్గ సభ్యులందరికీ శుభాకాంక్షలు తెలిపారు.



మండల కేంద్రంలో యువక మండలి ద్వారా ఎన్నో అభివృద్ధి పనులు సేవా కార్యక్రమాలు చేస్తూ అందరికీ ఆదర్శంగా నిలిచేలా ఉంటున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు.

## ఐక్యమత్యంతో పోరాడి రాజ్యాధికారం సాధిద్దాం జ్యోతిరావు పూలే బీసీ సంఘం వ్యవస్థాపకులు వాకిటి ఆంజనేయులు



**కృష్ణ మేజర్న్యూస్:** మనకు కల్పించిన హక్కులు ఐక్యమత్యంతో పోరాడి రాజ్యాధికారం సాధించుకుందమన్ని జ్యోతిరావు పూలే బీసీ సంఘం రాష్ట్ర వ్యవస్థాపకులు వాకిటి ఆంజనేయులు అన్నారు. గురువారం మండలంలోని గుడేబల్లూర్ లో మహాత్మా జ్యోతిరావు పూలే బీసీ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు అంజనేయులు,ప్రధాన కార్యదర్శి శ్రావన్ కుమార్ అధ్వర్యంలో గ్రామ కమిటీని ఎన్నికున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశానికి స్వతంత్రం సిద్దించిన బడుగు బలహీన వర్గాల జీవితాల్లో మార్పు రాలేదని నేటికి అగ్రవర్ణాల చేతిలో కీలు బొమ్మలుగా బ్రతుకుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మనందరం ఐకమత్యంతో పోరాడి రాజ్యాధికారం సాధించుకుందమని పిలుపునిచ్చారు. ఆనంతరం ముడుమాల్ లోని సర్వే నెం 68 పై ప్రభుత్వ భూమి అక్రమానికి గురైందని, వాస్తవ సాగుదారులకు భూ పట్టాలు ఇవ్వాలని మండలంలోని తహశీల్దార్ దయాకర్ రెడ్డి కి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు రాయిచూర్ రాజు, గుడేబల్లూర్ గ్రామ అధ్యక్షులు దేవప్ప, ఉపాధ్యక్షులు జాకీరయ్య, బసప్ప,చిన్న ఎల్లప్ప, బండల్ ఎల్లప్ప, కొంకల్ సాబ్, రమేష్,రాజు,చిన్నతాయప్ప, ఆంజనేయులు, నర్సప్ప, వెంకటేష్, నజీర్, మారెప్ప,సవరప్ప, తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి నూతన మండల అధ్యక్షుడిగా వేణుగోపాల్

**మరికల్ మేజర్ న్యూస్:** మరికల్ మండలం బిజెపి నూతన అధ్యక్షునిగా వేణుగోపాల్ ని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వేణుగోపాల్ మాట్లాడుతూ నేను పార్టీ అభివృద్ధికి బిజెపి కార్యకర్తలకు అండగా ఉంటూ సీనియర్ నాయకుల సహకారంతో బి జె పి పార్టీ మరింత బలోపేతం చేస్తూ అభివృద్ధి మార్గంలో నడిపిత్తం అని అంటారు. నన్ను మండల అధ్యక్షునిగా ఎన్నుకున్నా ప్రతి ఒక్కరికి ధన్యవాదములు తెలిపారు.



## అచ్చంపేట పట్టణంలో జనవరి 24వ తేదీ నుండి సివికే ఆల్ ఇండియా క్రికెట్ టోర్నమెంట్

### - ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ



**అచ్చంపేట. మేజర్ న్యూస్:** అచ్చంపేట పట్టణంలోని ఎన్టీఆర్ రాజు మినీ స్టేడియంలో ఈనెల 24 నుండి సివికే ఆల్ ఇండియా క్రికెట్ టోర్నమెంట్ జరగనున్నాయి ఈ సందర్భంగా గురువారం ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ కు ఆల్ ఇండియా క్రికెట్ టోర్నమెంట్ సంబంధించిన ఏర్పాట్లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ రాజేందర్, మున్సిపల్ చైర్మన్ గార్లపాటి శ్రీనివాసులు, విజయ డైరీ చైర్మన్ నర్సయ్య యాదవ్, టౌన్ అధ్యక్షులు రఘురాం, బ్లాక్ అధ్యక్షుడు గోపాల్ రెడ్డి,మాజీ ఎంపీపీ రామనాథం, యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ అధ్యక్షుడు క్యామ మల్లయ్య తదితర సీనియర్ నాయకులు టోర్నమెంట్ నిర్వాహకులు చంద్రమోహన్, రఘురాం తదితరుల పాల్గొన్నారు.

## తుర్కలపల్లి బ్రిడ్జి పరిశీలన



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** కల్వకుర్తి మండల పరిధిలోని తుర్కలపల్లి గ్రామ రహదారిలో నిర్మించబోతున్న బ్రిడ్జిని గురువారం ఏఈ షబ్బీర్ షేక్, బ్రిడ్జి ఇంజనీర్ దేవేందర్ గ్రామ కాంగ్రెస్ నాయకులతో కలిసి పరిశీలించారు. ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో రెండు కోట్ల 50 లక్షలతో బ్రిడ్జి మంజూరు కావడంతో గ్రామ ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు, త్వరలోనే బ్రిడ్జి నిర్మాణ పనులు ప్రారంభిస్తున్నట్లు తెలిపారు, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు మేరెడ్డి విజేందర్ రెడ్డి, శేఖర్ రెడ్డి, బాలయ్య, కృష్ణయ్యగౌడ్, మొగులాలు తదితరులు ఉన్నారు.

## శ్రీ తిమ్మప్ప స్వామిని దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే



**మల్దకల్ మేజర్ న్యూస్:** హైదరాబాద్ ఉప్పల్ బిజెపి పార్టీకి చెందిన మాజీ ఎమ్మెల్యే ఎన్ వి ఎస్ ఎస్ ప్రభాకర్ గురువారం మల్దకల్ శ్రీ స్వయంభు లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయంని సందర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు నిర్వహించారు. అనంతరం స్వామివారి చరిత్ర పుస్తకం శేష వస్త్రం అందజేశారు. చంద్రశేఖర రావు, మాజీ ఎంపిటిసి చంద్రశేఖర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## సంక్రాంతి పండగకి స్పెషల్ బస్సులు

**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** పట్టణ మరియు పరిసర గ్రామాల ప్రజలకు సంక్రాంతి పండుగ సందర్భంగా నేటి నుండి 13వ తేదీ వరకు హైదరాబాద్ నుండి నారాయణపేటకు సంక్రాంతి పండుగ తర్వాత నారాయణపేట నుండి హైదరాబాదుకు 15 నుండి నుండి 19వ తేదీ వరకు సంక్రాంతి స్పెషల్ బస్సులు నడపబడుతున్నట్లు నారాయణపేట డిపో మేనేజర్ లావణ్య గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కావున ప్రయాణికులు ఈ సౌకర్యమును వినియోగించుకోగలరని కోరరు.

## కేఎల్ఐ మట్టి స్వాహా : పట్టించుకోని అధికారులు



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** కల్వకుర్తి మండల కేంద్రంలో ఉన్న కే ఎల్ ఐ మట్టిని కొందరు అక్రమార్కులు స్వాహా చేస్తున్నారు. రాత్రి పగలు అనే తేడా లేకుండా జెసిపి సహాయంతో టిప్పర్లతో మట్టిని మాయం చేస్తున్నారు, నీటి ఉద్ధృతికి కాలువలు తెగినప్పుడు అడ్డు వేసేందుకు పిడికెడు మట్టి లేకుండా అక్రమార్కులు తొవ్వుకుంటూ సొమ్ము చేసుకుంటున్నారు, ఇంత తతంగం కల్వకుర్తి పరిధిలో జరుగుతున్న కేఎల్ఐ అధికారులకు కనిపించడం లేదా అని పట్టణ ప్రజలు ప్రశ్నిస్తున్నారు, ఇప్పటికైనా అధికారులు పట్టించుకోని కెఎల్ఐ మట్టి కాజేస్తున్న అక్రమార్కులపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# చౌక ధరకే స్ప్రేయింగ్ డ్రోన్ పై అవగాహన సదస్సు

### - సౌ అండ్ రీప్ ఆగ్రో కంపెనీ ఆధ్వర్యంలో నిర్వాహణ





**మహబూబ్‌నగర్ బ్యూరో, మేజర్ న్యూస్ :** రైతులకు వరిలో అరుతడి వ్యవసాయం డ్రోన్ స్ప్రేయింగ్ వాడుక పద్ధతుల గురించి ఉపయోగాల గురించి, వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో సౌ అండ్ రీప్ ఆగ్రో కంపెనీ ఆధ్వర్యంలో యూఎవి స్ప్రేయింగ్ డ్రోన్ వారితో కలసి నారాయణపేట జిల్లా కొల్లంపల్లి గ్రామ రైతులకు చౌక ధరకే డ్రోన్‌పై అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో సౌ అండ్ రీప్ ఆగ్రో ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ ఆపరేషన్ హెడ్ మురళీధర్ రావు పాల్గొని, రైతులకు వరి పంటలో మిథేన్ అనే విష వాయువు, సల్ఫర్ డయాక్సైడ్ గూర్చి తెలియజేస్తూ, దానిని తగ్గించేందుకు రైతులందరు ఆరు-తడి పద్ధతి ద్వారా వ్యవసాయం చెయ్యాలని, దానివల్ల రైతులకు నీరు ఆదా, తెగుళ్లు, వేరు కుళ్ళు తెగుళ్లు తగ్గడం, భూసారం, దిగుబడి పెరగడం,అదే విదంగా డ్రోన్ వాడకం వల్ల కలిగే లాభం, రైతులకు తక్కువ ఖర్చు తో డ్రోన్ సపోర్ట్ చేపిస్తున్నాము కావున అందరు అవకాశాన్ని ఉపయోగించుకోవాలి అని తెలిపారు. డ్రోన్ వల్ల వివిధ లాభాల గూర్చి కూడా ఆయన వివరించారు. అదేవిదంగా కార్యక్రమంలో డ్రోన్ యు వి ఎ -టెక్ కంపెనీ వైస్-ప్రెసిడెంట్ మనోహర్ మాట్లాడుతూ వరిలో రైతులు ఎరువు వాడకం, ఫెస్టిసైడ్ వాడకం వల్ల వచ్చే కూలీల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని రైతులకు మారుతున్న కాలానికి అనుగుణంగా ఆధునిక వ్యవసాయ పని ముట్లు వాడకం ఎంతో ఉపయోగం, కావున రైతులకు తక్కువ ఖర్చు, తక్కువ శ్రమతో,స్ప్రేయింగ్ డ్రోన్ తో ఫర్టిలైజర్ స్ప్రే చేసుకొని, శ్రమ-ఖర్చు అదా చేసుకోండి అని తెలియజేయడం జరిగింది. ఈ అవకాశం సౌ అండ్ రీప్ కంపెనీ తో కలసి పని చేస్తున్న రైతుల పనిచేయ్యాడనికి ముందుకు వచ్చాము కావున రైతులందరు ఈ అవకాశం వాడుకుంటారు అని ఆశిస్తున్నాము. అంజమ్మ మాట్లాడుతూ మీథేన్ విష వాయువు, సల్ఫర్ డయాక్సైడ్ ,వాయు తగ్గించే ఉద్దేశ్యంతో రైతులకు ఆరు-తడి వ్యవసాయం గురించి రైతుల దగ్గరకు ఎగ్జిక్యూటివ్స్ అందరు మీ పొలంలోకి వచ్చి మీకు ఆరు-తడి వ్యవసాయం పైన తగిన సలహా-సూచనలు ఇవ్వడం జరుగుతుంది. మీకు వరి పొలంలో ఏదైనా సందేహాలుంటే సౌ అండ్ రీప్ కంపెనీ ఎగ్జిక్యూటివ్ తో మమల్ని సంప్రదిస్తే సంబంధింత అధికారులతో చర్చించి సూచనలు చేయడం జరుగుతుంది అని తెలియజేసారు. మాజీ ఎమ్ పి టి సి జనార్ధన్ మాట్లాడుతూ సౌ అండ్ రీప్ కంపెనీ వారు మన గ్రామానికి వచ్చి వరి లో ఆరు-తడి పద్ధతులు తెలియజేసి, పరివేక్షించడం చాలా సంతోషం కావున రైతులందరు వారు చెప్పే విషయాన్ని విని పాటించాలని, కంపెనీ వారికి సహకరించాలని కోరుకుంటున్నాను. జిల్లా కిసాన్ ప్రెసిడెంట్ ఎండీ. గౌస్ మాట్లాడుతూ మా గ్రామని ఏన్నుకొని, మా ఊరి రైతులకు ఆరు-తడి వ్యవసాయం పై అవగాహన కలిస్తూ ప్రోత్సహిస్తునందుకు మేము చాలా సంతోషిస్తున్నాము. రైతులందరు కంపెనీ వారు చెప్పిన విధానాన్ని పాటించాలని తెలియజేసారు. కార్యక్రమంలో గ్రామా రైతులు, సౌ అండ్ రీప్ కంపెనీ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ లు వశిష్ట కుమార్, వెంకటరమణ, మండల ఇంచార్జి మల్లేష్, హేమంత్, రాము, మరియు ఎగ్జిక్యూటివ్‌లు, రైతులు పాల్గొన్నారు.

## అంగవైకల్యాన్ని తొలి దశలోనే గుర్తించాలి : జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారిణి డాక్టర్ కె.వి స్వరాజ్య లక్ష్మి



**నాగర్ కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** అంగవైకాల్యాన్ని తొలి దశలోనే గుర్తించాలని జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారిని డాక్టర్ స్వరాజ్య లక్ష్మి అన్నారు. నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ సమావేశ మందిరంలో జాతీయ దివ్యాంగుల సాధికారత సంస్థ , హైదరాబాదు వారు , వైద్య మరియు ఆరోగ్య శాఖ, మరియు జిల్లా సంక్షేమ శాఖ వారు సంయుక్తంగా కలిసి ఏఎన్ఎం లకు, ఆశా కార్యకర్తలకు మరియు అంగన్వాడి టీచర్లకు ఏర్పాటు చేసిన శిక్షణా కార్యక్రమాన్ని జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారిణి డాక్టర్ కె.వి. స్వరాజ్యలక్ష్మి ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ స్వరాజ్య లక్ష్మి మాట్లాడుతూ ప్రజలకు అవగాహన కలిగించి,సరి అయిన జాగ్రత్తలు తీసుకోవడం వల్ల అంగవైకల్యాన్ని నివారించవచ్చని, తొలి దశలోనే అంగవైకల్యాన్ని గుర్తించి సరియైన చికిత్స చేయడం వల్ల అంగవైకల్యాన్ని అధిగమించవచ్చని తెలియజేశారు. ఈ గురుతర బాధ్యత ఫ్రంట్ లైన్ వర్కర్స్ అయిన ఈ ఎన్ మ్ లు,ఆశా కార్యకర్తలు అంగన్వాడి టీచర్ల దే అని సూచించారు. శిక్షణలో పాల్గొన్న వారికి అవగాహన కిట్లను (ఫ్లిప్ బుక్, క్యాలెండర్స్) అందజేశారు. రాష్ట్ర శిక్షకులు హ్రుషికేష్ దేశ్ పాండే గారు మాట్లాడుతూ గర్భవతిగా ఉన్నప్పుడు, కాన్పు సమయంలోను, మరియు ప్రసవించిన తర్వాత కొన్ని జాగ్రత్తలు వల్ల మరియు పరీక్షల వలన మరియు చికిత్సల వలన అంగవైకల్యాన్ని నివారించవచ్చని, శిశు తొలి దశలోనే గుర్తించి సరియైన చికిత్స అనగా శస్త్ర చికిత్సలు, కొన్ని ఉపకరణాలను అమర్చడం వలన, ప్రత్యేక శిక్షణ, స్పీచ్ థెరపీ తదితర పద్ధతుల వలన అంగవైకల్యాన్ని అధిగమించవచ్చని తెలియజేశారు. ఈకార్యక్రమంలో డిప్యూటీ డి. ఏమ్. ఎచ్. ఓ. డా వెంకట్ దాస్ గారు, జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డా. రవి కుమార్ గారు, రాష్ట్ర శిక్షకులు రిషికేష్ దేశ్ పాండే, గౌతమ్ రాజ్, అనిల్ కుమార్, డి. పి. ఓ. రేనయ్య, వ్యాక్సిన్ స్టోర్ మేనేజర్ కుమార్, ఎచ్.ఈ. ఓ.లు రాజేష్, నిరంజన్ పాల్గొన్నారు.

## ఎన్నికల్లో రైతులకు ఇచ్చిన హామీ ప్రకారం రైతు భరోసా 15000 వేలు ఇవ్వాలి

### - జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆర్ శ్రీనివాస్



**తెలకపల్లి మేజర్‌న్యూస్:** రైతు భరోసా ఎకరాకు 15 వేల రూపాయలు చెల్లించి ఇస్తామంటూ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీని వెంటనే అమలు చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆర్ శ్రీనివాసులు డిమాండ్ చేశారు. గురువారం సిపిఎం పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని నెహ్రూ చౌరస్తాలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల్లో చెప్పిన మాట ప్రకారం కాకుండా ఎకరాకు 12000 చెల్లిస్తాం అని అనడం అన్యాయమని అన్నారు. అధికారంలోకి వచ్చి సంవత్సరం గడిచిన వానకాలం సీజన్ కు భరోసా డబ్బులు ఇవ్వకపోవడం అన్యాయమని అన్నారు. అసలు వానకాలానికి సంబంధించి ఇస్తారో లేదో స్పష్టత ఇవ్వాలని కోరారు. ఎన్నికల్లో ప్రకటించిన హామీ ప్రకారం 15000 రూపాయలు అని చెప్పి నేడు 12000 రూపాయలు చెల్లిస్తామని ప్రకటించడం అన్యామని అన్నారు. వానా కాలానికి రైతు భరోసా వారి ఖాతాలో జమ చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి గోపాసు లక్ష్మణ్. మండల కమిటీ సభ్యులు జగదీష్ ,విజయ్ గౌడు, హుస్సేన్ మండల నాయకులు వెంకటయ్య, బాబు, శ్రీను,ఆలీబాబా తదితరులు పాల్గొన్నారు.


విలేకరులు కావలెను

సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక సూర్య లో పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు

మహబూబ్‌నగర్ జిల్లా : హన్వాడ, కౌకుంట్ల, మూసాపేట, అడ్డాకుల, భూత్పూర్

గద్వాల జిల్లా : ఉండవెల్లి, కేటిదొడ్డి, గట్టు, రాజోలి, ఇటిక్యాల, ఎర్రవల్లి, వడ్డేపల్లి, మానోపాడు

నారాయణపేట జిల్లా : ఊట్కూర్, గుండుమాల్

ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.

సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.

ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు

8008622757